Reg. No. M. 3152.

5-1-51 శుక్రవారం

నెల్లూరుజిల్లాలో క్షామసూచన

—3 వ పేజీలో

ESTD. 1930

జమీన్‌రైతు

THE 'ZAMIN RYOT' ANDHRA KISAN WEEKLY

3 అణాలు

మేనేజింగు ఎడిటరు: నెల్లూరు వెంకట్రామానాయుడు.

సంపుటి 23	సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి	సంచిక 1

నెల్లూరులో గవర్నర్



భావనగర్ రాజా

★

మద్రాసు గవర్నర్, భావనగర్ మహారాజా శ్రీ కృష్ణకుమారసింహ్జీ భావసింహ్జీ, సతీ సమేతంగా 4 తేదీ మధ్యాహ్నం ఎక్స్‌ప్రెస్‌లో నెల్లూరువచ్చారు. ఆయన అంతరంగిక కార్యదర్శి పి. గోవిందనాయర్ మిలిటరీ సెక్రెటరీ సి. యస్. రెడ్డి, వచ్చారు. రైలు నుండి దిగగానే గవర్నర్‌ను శ్రీ ఎ. బి. సుబ్బారెడ్డిగారు ప్రభుత్వంలో పుష్పమాలలతో కలెక్టరు, జిల్లాజడ్జి, జిల్లా పోలీసు సూపరింటెండెంటు ప్రభృతులు గవర్నరుకు స్వాగతమిచ్చారు. స్టేషన్ నుండి పెద్దాస్పత్రి మీదుగా, దర్గామిట్టలో ఏర్పాటు చేయబడ్డ విడిదికి చేరిరి.

వివరాలు 7 వ పేజీలో

మూడో ప్రపంచ యుద్ధముఖంలో

★ అమెరికా చక్రవ్యూహం

క్రీస్తుశక కాలపరిగణనలో 1950 సంఖ్యగల సంవత్సరం గతించి, 1951 వ సంవత్సరం ప్రవేశించి ఆరురోజులు గడచిపోయాయి.

పాత సంవత్సరంపట్లి, కొత్త సంవత్సరం ప్రవేశించేసమయంలో, పాతనుగూర్చి పర్యాలోచించుకోవడము, క్రొత్తనుగూర్చి ఆశావహమైన కలలు గనడము - పరిపాటి. కాని, 1950 - 1951 సంవత్సరాల మధ్యకాలంలో ఇట్టి ఆశాపూరితమైన ఆకాంక్షలకే మీ అవకాశం కనిపించటంలేదు.

ప్రపంచానికి శాంతిని ప్రసాదిస్తుందని ఆశించిన 1950 సంవత్సరం-ఆ ఆశను నెరవేర్చలేకపోగా, కేవలమూ అశాంతినే తెచ్చిపెట్టింది.

కొరియాలో చిచ్చుపెట్టింది. ఇండోచైనాలో రావణాసురుని కాష్టాన్ని రగుల్చుతూనేవుంది. ఈ రెండు అగ్నిగుండాలనురగిల్చి, 1950 సంవత్సరం పోతూపోతూ వాటిని 1951 సంవత్సరానికి వాయినమిచ్చి పోయింది.

అగ్నిగుండాలమధ్య....

ఆ వాయినాన్ని అందిపుచ్చుకొని 1951 అగ్నిగుండాలమధ్యనే, అర్ధరాత్రివేళ అవతరించింది-పాశ్చాత్యఖండంలో, పాశ్చాత్యతీరాన గల కొరియా పోరులమధ్య, పాశ్చాత్యదిశలో నూతన సంవత్సర భానుడు ప్రభవమందినాడు. ప్రాతఃకాలమైనది-దక్షిణకొరియాలో తిరిగి ఉత్తరకొరియనులు దండయాత్రా ధణారింపు దిక్కులు పిక్కటిల్లాయి....!

ఇది మొన్న జనవరి 1వ తేదీన అర్ధరాత్రివేళ, ప్రాతఃకాలంలోనూ జరిగినసంఘటనలు. అగ్నిగుండాలమధ్య అవతరించిన ఈ క్రొత్తసంవత్సరానికి నిష్ఠురవ్యలు అగిడిమంటలు, రుధిరప్రవాహం తప్ప వేరొకటి స్వాగత మెలాపలుకుతాయి?

నిప్పులలో పుట్టిన ఈ సంవత్సరం ముసుగులోనంతా నిప్పుల్లోనే జరిగిపోతుందా?

అనుమానమెందుకు? మాక్ ఆర్థర్ పున్యమా అంటూ ఆలాటి సమరానికి అలాటి అవకాశము వుందని. జనవరి 31 వ తేదీనే ప్రకటించాడు: చైనా కిచ్చుకోదగిన సహాయంవల్ల కలుగబోయే పరాజయాన్ని నివారించడానికై జపాన్‌ను పునరాయుధధారణం చెయ్యాల" అని-ఇంతేకాదు; కొన్ని అనధికారవార్తలను పరిశీలించినట్లయితే, జపాన్‌లో కొందరు మాజీ సైనికాధికారులనుకూడా సమీకరించడానికి అరెడు ఈపరకే పూనుకొన్నట్లు విదితమవుతుంది.

త్వంశుంఠ - త్వంశుంఠ....

సైనికంగా మెకార్థర్ చేసిన ఈ ప్రకటన ఒకవంక ప్రతిధ్వనులనిస్తుండగానే అటు-అమెరికా ప్రభుత్వం తనదేశంలో కమ్యూనిస్టుచైనాపై ఆర్థికపుకాంక్షలను ప్రయోగించవలెనని తనతోడి మిత్రదేశాలన్నిటికీ అమెరికా కొన్ని సూచనలను కూడా ఇవ్వడానికి ఆలోచిస్తున్నది.

చైనాను అమెరికా 'త్వంశుంఠ' అంటే-చైనా కూడా అమెరికాను అలాంటి 'త్వంశుంఠ' త్వాన్నే అప్పగించింది-గత 30 వ తేదీన చైనాలో అమెరికనుగల ఆస్తులన్నిటిని చైనాప్రభుత్వం స్వాధీనం చేసుకొన్నది. ఈ చర్యకు ఫలితంగా షాంఘైపవర్ కంపెనీ, టెలిఫోన్ కంపెనీ, రెండు పెట్రోలు కంపెనీలు, మరికొన్ని వాణిజ్యసంస్థలు చైనాప్రభుత్వ స్వాధీనమైపోయాయి.

ఈ రెండు చర్యలవల్ల అమెరికా చైనాలు సంబంధాలను తెగత్రెంచుకోవడమేగాక, ఇక తెగేదాకా లాగును తెంపడానికే సన్నద్ధమవుతున్నాయని విశదమైపోతున్నది.

★ ★ అగ్నేయాసియాలో అగ్నితోరణం

ప్రపంచ వీక్షణం

'ఏకా'

ఆగ్నేయ ఆసియా అగ్నితోరణం

'కొరియాయుద్ధం కొరియాతోనే ఆగిపోవాలి' 'కొరియాయుద్ధం ప్రపంచయుద్ధంగా మారిపోకూడ'దు అంటూ వివాదాలను ప్రారంభించిన అమెరికా. ఆ ఆశయపరిపూర్తికి ఎంతవరకు పని

—తరువాత 9 వ పేజీలో

ఆసియాలో 'పాపు' చూచి 'బలుపు' అనుకొంటున్నది అమెరికా....?

అమెరికా

అదృశ్యహాసం

● కాశ్మీర్ సమస్యను కామన్‌వెల్తు సమావేశంలో చర్చించరాదని పట్టుబట్టి, పాకిస్థాన్ ప్రధాని, లియాఖత్ అలీఖాన్, విఫలుడయ్యాడు.

●● న్యూగినీ సమస్యపై డచ్-ఇండోనేసియాలమధ్య జరిగిన సంప్రదింపులు కూడా విఫలమయ్యాయి—

—ఈ రెండూ ఇలా నిష్ఫలమవడానికి పాశ్చాత్యంలో లేదాపున్నా, విఫలంచేసిన 'శక్తి' మాత్రం ఒకటేనట!

● రష్యాకు దక్షిణదిశలో సైనికస్థావరాలను నిర్మించుకోదలచిన అమెరికా ప్రయత్నాలకు టిబెట్, నేపాళాలలో శాదిని కొట్టింది. ఇక కాశ్మీర్ చైనా దక్షిణయోనే. కాశ్మీర్ ఇండియా పెత్తనంలో వుంటే అమెరికాఆటలు సాగవు. అందుచేత అది పాకిస్థాన్‌కు దఖలుపడితే-అమెరికా ఆటలు బాగా జరుగుతాయి. అందుకే కామన్‌వెల్తు సమావేశంలో చర్చించి దానిని తాతేయమని అమెరికా లియాఖత్ అలీఖాన్ చేత కోరించింది. కాని, అట్లీ అందుకు ఒప్పుకోలేదు. ఇక అట్లీనికూడా అమెరికా ఒత్తిడిచేస్తుందా? ఇదిముందు చూడాలి-

●● న్యూగినీ డచ్‌వారి పెత్తనంలో వుంటే, అది అమెరికాకు సర్వవిధాలా ఇవాళే. అది ఇండోనేసియాకు దఖలుపడితే అప్పుడు అమెరికా అధికారానికి అవరోధం ఏర్పడుతుంది-పైగా న్యూగినీ పసిఫిక్ రక్షణవలయంలో చేరివున్నది-కనుకనే డచ్‌వారికి మద్దత్తునిచ్చి అమెరికా ఈ సంప్రదింపులు ఫలించకుండా చేసిందట!

చిన్నారా, ప్రపంచసమస్యలలో అమెరికా అ... వినోదంగా పనిచేస్తున్నదో!

బహుళార్థ సహకార సంఘాల విషయమై వాద ప్రతివాదాలు

కాంగ్రెసు వ్యవసాయ సంస్కరణల కమిటీవారి నివేదికనుండి ప్రకటింపబడుతున్న వ్యాసావళియందు ఇది పంతొమ్మిదవది. సహకార వ్యవసాయ విధానాన్ని కూడా కమిటీవారు సమగ్రంగా విమర్శిస్తూ, ఫేర్ సైజుకులోబడిన భూములు కలిగివున్న రైతులకు నిర్బంధ సహకార సంయుక్త వ్యవసాయం అమలుపరచాలని సూచించారు. సహకార సంయుక్త క్షేత్ర నిర్మాణ వివరాలు, జయప్రదంగా జరగటానికి ఆవశ్యకమైన పరిస్థితులు సువిశదంగా చర్చించబడ్డాయి.

ప్రతి గ్రామంలోను, బహుళార్థ సహకారసంఘాలు పెట్టవలెనని, వానిలో సహకార సంయుక్త క్షేత్రాలేగాక, వ్యక్తిగతంగా సేద్యంచేసే రైతులుకూడా సభ్యులుగా ఉండాలనీ కమిటీవారి సూచన. ఈబహుళార్థ సహకార సంఘాల విషయమై అభిప్రాయ విభేదములున్నవి. రాయల్ కమీషన్ వారు రెండుకారణాలతో పై విధమైన సంఘాలను ఆక్షేపించారు. (1) ఇటువంటి సొసైటీకి అవిరళమైనట్టియూ, అర్హమైనట్టియూనైన మార్గదర్శకత్వమూ, పర్యవేక్షణా అవసరమైనంత మేరకు లభించబోదు — (2) కొన్ని ప్రయోజనాలకు ఇట్టి సొసైటీలు అన్‌లిమిటెడ్ లయబిలిటీతో ఏర్పడటం మంచిది, మరికొన్ని ప్రయోజనాలకు అన్‌లిమిటెడ్ లయబిలిటీ పనికిరానిదీ. ఈరెండింటినీ సంతృప్తికరంగా సంయోగపరచలేము. రాయల్ కమీషన్‌వారి ఆక్షేపణల వివరాలను గతవారం చదివారు. మరికొన్ని అభిప్రాయాలు ఈ వ్యాసంలో చదవండి. —ఎడిటర్.

బహుళార్థ సహకార సంఘాల విషయమై భారత రిజర్వుబాంకు సంబంధమైన అగ్రికల్చరల్ క్రెడిట్ డిపార్టుమెంటువారు, రాయల్ కమిషన్ అభిప్రాయాలకు శుద్ధ వ్యతిరేకమైన అభిప్రాయాలను వెలిబుచ్చారు. అగ్రికల్చరల్ క్రెడిట్ డిపార్టుమెంటువారి నెం 1, బులెటిన్‌లో ఇలా చెప్పబడింది:—

“ఇటీవల సంవత్సరాలలో భూముల సమీకరణకై సొసైటీలు, కొనుగోలు, అమ్మకం సొసైటీలు, నిర్బంధ విద్యా సొసైటీలు. ఉత్తమ జీవన సొసైటీలు నెలకొల్పడం ద్వారా సహకార కార్యక్రమంలో ఇతర ఆర్థిక అంశాలుకూడా చేర్చబడినవి. ఇటువంటి వాటి విషయంలో పంజాబ్, బొంబాయి మొదలైన అనేకరాష్ట్రాలలో చెప్పుకోదగినంత అభివృద్ధికూడా చేకూరింది. కానీ ఇప్పుడుకూడా ఈ వివిధ కార్యకలాపాల మధ్య సమ్మేళనం కొరతపడుతున్నది. పై విధములైన వేర్వేరు సొసైటీలు. వేర్వేరు మెంబర్లతో స్థాపించబడియున్నచోట్ల, ఏ మెంబరుకుగానీ అతనికి వ్యయాకంటె ఆదాయం ఎక్కువయ్యే విధంగా ప్రయోజనాలన్నీ లభించవు. ప్రణాళికయొక్క పర్యవసానం సాధించటానికి, అధిక వ్యయ హేతువులైన సమస్య లెన్నివున్నాయో అన్ని సొసైటీలు ప్రతిచోటా వుండాలి.

రైతు తన ఆదాయం ఎక్కువ చేసుకోటానికి, శిస్తు ఖర్చు తగ్గించుకోటానికి వీలుగా ఒక్కొక్క సొసైటీ ఒక్కొక్క ప్రత్యేక ప్రయోజనం కలిగించుతుంది. భారతదేశంలో ఆవిధంగా సహకారోద్యమాన్ని నెలకొల్పడం సాధ్యమయ్యే పని కాదు. ఇది ఒకవేళ ఆచరణ సాధ్యమైనాకూడా, వృథాశ్రమ ఎక్కువవుతుంది. అంతేగాక, ఒక దానితో ఒకటి సంబంధంలేకుండా ఇటువంటి ప్రత్యేక పరిశ్రమల మూలంగా ఒకే లక్ష్యాన్ని నెరవేర్చగల్గడం సందేహాస్పదంకూడా. ఇటువంటి ప్రణాళికను నిర్వహించటంలో అసలు మనరైతే ఒక పెద్దఆటంకం. మనరైతు విద్యావిహీనుడు; జీవితప్రమాణాన్ని వృద్ధిచేసుకొందామనే ఉత్సాహం లేనివాడు. చాలాకాలంగా, అతిహీనమైన ఆర్థిక పరిస్థితికి అలవాటుపడిన అతని జీవిత దృక్పథాన్ని పూర్తిగా మార్చడంగానీ, అతని సేద్య పద్ధతులలో, ఆచారాలలో మార్పు తేవడంగానీ మిక్కిలికష్టం. కనుక డెన్మార్క్ దేశంలో సాధ్యమైనపని ఇక్కడ సాధ్యంకాదు. ఆ దేశంలో వ్యవసాయమంతా ఆర్థికమార్గాలలో తీర్చి దిద్దబడింది. అక్కడి రైతుకు తన కర్తవ్యం చక్కగా తెలుసు. మనదేశంలో, ఒక్కసారే అన్నివిధాలైన క్రొత్త కార్యక్రమాలను పూనుకొనేటట్లు, రైతులో ఉత్సాహం కలిగించడం సులభంకాదు. అనేక సంస్థలలో అతనిని చేరేటట్లుచేయడం తేలిక కాదు. ఒక్కరే అన్ని అవసరాలను తీర్చగల్గితే అతనికి సంతోషమే. తనకు అవసరానికి ఆదుకొనే అప్పులిచ్చే వ్యాపారస్తునితో అతని అనుభవం ఎక్కువ. అతని జీవితతత్వాన్నే పూర్తిగా మార్చివేయాలి. ఆపని నెరవేరాలంటే రైతు ఆర్థిక జీవితంలోని అన్నివిధాలైన అంశాలలోనూ ఒకటే సంస్థ సంబంధం కలిగివుండాలి,”



సహకారవిషయమై నియమించబడినమద్రాసు కమిటీ, పై రిజర్వుబ్యాంకు అభిప్రాయాన్ని అంగీకరించింది. ప్రస్తుత పైలాలలో పొందుపరచబడిన హద్దులవరకు, సొసైటీలు తమ కార్యక్రమాన్ని పరివ్యాపితం చేయగలిగితే, పరివర్తనా క్రమంలో తుదుపరిమెట్టు బహుళార్థ సహకార సంఘాలేనని సూచించింది. 1939 లో జరిగిన కో-ఆపరేటివ్ రిజిస్ట్రార్ల 13 వ సమావేశంలో, రాష్ట్రాలలో బహుళార్థ సహకారసంఘ ప్రయోగాలు జరగాలనీ, ఏ పరిస్థితులలో అవి వృద్ధిపొందగలవో, విస్పష్టంగా తెలుసుకోవాలనీ, ఆయా ప్రదేశ విస్తీర్ణాది వివరాలననుసరించి - అవి ఏ ఏ రూపంలో ఉండదగునో నిశ్చయించుకోవాలనీ తీర్మానించారు.

క్షామ విచారణ సంఘంవారు తమ అంతిమ నివేదికలో, సహకార వ్యవసాయ విధానంలో బహుళార్థ సహకారం ఆవశ్యకంగా ఉండితీరాలనే అభిప్రాయం వెలిబుచ్చింది. రాయల్ కమీషనువారు చెప్పేకష్టాలు, మధ్యతరగతి రైతులకు, చిన్న రైతులకు అవసరాలను తీర్చగలిగేవిధంగా సరియైనవిధంలో సహకార సంస్థను ఏర్పరచడం ద్వారా ఎదుర్కొనవచ్చుననికూడా తెలిపారు. ఇటువంటి సంస్థకు సంబంధించిన అత్యవసరమైన లక్షణం, అన్‌లిమిటెడ్ లయబిలిటీతో ఏర్పడిన గ్రామాలలోని బహుళార్థ సంఘాలన్నీ చేరి ఫెడరేషనుగా ఏర్పడడం ఆ ఫెడరేషను, లిమిటెడ్ లయబిలిటీమీద నిర్మాణమైన బహుళార్థ సహకార యూనియన్‌గా ఏర్పడడం - అనికూడా క్షామ విచారణ సంఘమువారి అభిప్రాయం.

1947 లో బొంబాయి ప్రభుత్వం వ్యవసాయ ఋణ సంస్థకైన సావాకరి కమిటీని నియమించింది. వ్యవసాయ ఋణాలనిచ్చునట్టి సముచిత ఏజెన్సీగా కో ఆపరేటివ్ బ్యాంకులను పునర్నిర్మించవలెనని సూచిస్తూ కమిటీ ఇలా సిఫారసు చేసింది:—

గ్రామాలలోని ఆర్థిక, సామాజిక పరిస్థితులనబట్టి, బహుళార్థ సహకారసంఘాలను మరిన్నీ ఏర్పరచడం, ఇప్పుడున్న గ్రామాలలో ప్రతియుని
ట సొసైటీలను ముఖ్యంగా అ లయబిలిటీమీదనే బహుళార్థ సహకార సంఘాలుగా మార్చివేయడం అవలంబింపవలసిన సాధారణ విధానము. అట్టి సొసైటీలు సభ్యులయొక్క సాధారణ వ్యవసాయ అవసరాలను తీర్చవలెను; సేద్యానికి కావలసిన అప్పులుకూడా అందించవలసి వుంటుంది. కానీ అనేకరాష్ట్రాలలో అన్‌లిమిటెడ్ లయబిలిటీ సహకార ఋణాల పరివృద్ధికి తోడ్పడలేదు. లిమిటెడ్ లయబిలిటీనే ఇష్టపడటంకూడా కలదు. కనుక. అన్‌లిమిటెడ్ లయబిలిటీ సత్ఫలితాల నివ్వని చోట్లలకు, పునర్నిర్మితమైన ప్రయిమరీ సొసైటీయొక్క లయబిలిటీని ఒక మెంబరు కలిగియున్న షేర్ల విలువకుగానీ, ఆ విలువకు కొన్నిరెట్లుగాగానీ పరిమితంచేయవలెను. సొసైటీకి అవసరమైన డబ్బు ఎక్కువభాగం షేరుకేపిటల్ ద్వారా లభ్యమయ్యే నియమంమీదనే పైవిధంగా చేయవలెను. (బొంబై ప్రభుత్వంవారి అగ్రికల్చరల్ క్రెడిట్ ఆర్గనైజేషన్ కమిటీయొక్క నివేదికలో పుట 16)

బహుళార్థ సహకార సంఘాల ప్రయోగం

బహుళార్థ సహకార సంఘమనేది సిద్ధాంత విమర్శనా దశను ఎప్పుడో దాటిపోయింది. అనేక రాష్ట్రాలలో విజయవంతమైన ప్రయోగాలు జరిగాయి. ఉత్తర ప్రదేశ్ (యు. పి.) లో బహుళార్థ సహకార విధానానికిచెందిన 2,000 గ్రామ సొసైటీలు ఏర్పరచబడ్డాయి. యుద్ధానికి ముందుండిన కాంగ్రెసు మంత్రివర్గం మరికొంతకాలంవుండివుంటే ఈస్కీము సత్వరాభివృద్ధిని పొందివుండేది. సుమారు 3,000 గ్రామాలలో ప్రయోగాత్మకమైన బహుళార్థ సహకార సంఘాల ప్రణాళికను యు. పి. గవర్నమెంటు తలపెట్టివున్నది. సొసైటీ పెట్టడానికి సరైన ప్రదేశాన్ని ఎన్నుకొం

—కొరక 11 వ పేజీ

రైతు పంచాంగం

గమనిక

1951 జనవరి 2 తేదీ మొదలు 13 తేదీ వరకు మకరరాశిలో కుజశుక్రులు కలయికవలన, దేశమున, విపత్తులు సంభవించవచ్చును—

సంక్రాంతి పండుగ

1951 జనవరి 14 తేదీ పుష్య శుద్ధ సప్తమీ ఆదివారం పగలు గం॥ 10.50 ని. లకు రవి, మకర, ప్రవేశము, ఉత్తరాయణ పుణ్యకాలము.

శూన్యమాసము

1951 జనవరి 8 తేదీ మొదలు 14 తేదీవరకు శుభకార్యములు చేయరాదు.

ఉదయాస్తమయములు

1951 జనవరి 5 తేదీవరకు 14 తేదీవరకు ఉదయం గం 6.36 ని. అస్తమయం గం. 5.41 ని.

జనవరి తిథులు

6 శని త్రయోదశి, 6.43 గం. చతుర్దశి తె 4.19 గం. వ.
7 ఆది ● అమావాస్య. రా 1.51 గం. వ.
8 సోమ పుష్య శుద్ధపాడ్యమి. రా. 12.30 వ.
9 మంగళ విదియ రా. 10-9 గం. వ.
10 బుధ తదియ. రా 8.36 గం. వ.
11 గురు చవితి. రా. 8.3 గం. వ.
12 శుక్ర పంచమి. రా. 7.39 గం. వ.

— నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి



శాస్త్రీయమైన
భృంగామలక తైలం
*
కల్పాశ్రమము
నెల్లూరు

నెల్లూరుజిల్లాలో క్షామ పరిస్థితి

దాదాపు 14 వందల గ్రామాలలో పైర్లు ఎండిపోయేప్రమాదం

నెల్లూరుజిల్లాలోని దర్శి, పొదిలి, కనిగిరి, కందుకూరు, వెంకటగిరి గూడూరు, రాపూరు ఆదిగాగల మెట్టతాలూకాలన్నీ వర్షాలులేక, పైర్లు ఎండిపోయి, దుర్భరక్షామాన్ని ఎదుర్కోబోతున్నవి. గత 31 తేది నెల్లూరులో జరిగిన సమావేశంలో ఆయాతాలూకా రైతులు ఆప్రాంత పరిస్థితులను చెప్పుచుంటేవ్యాదు విదారకంగా వుండినది. వారు తెల్పిన వివరాలుతాలూకాలవారిగా యీదిగువ యిస్తున్నాము.

దర్శి, పొదిలి

పెదారికట్ల, చిన్నరికోట, గంగవరం, సామంతపూడి, గార్లపేట మొదలగు అనేక గ్రామాలలో నీరేక, విత్తనమే వెయ్యలేదు.

కొరవ గ్రామాలలో సజ్జ, జొన్న, కొఱ్ఱ వేశారుగాని పూర్తిగా ఎండిపోయినవి. పెదారికట్ల ప్రాంతంలో మిరపచెట్లు ఊడుచుకపోయినవి. ఈప్రాంతంలో యిది ముఖ్యమైన వ్యాపారపంట. దీనివల్ల కోట్లం లక్షలలో వుంటుంది. ఆముదాలు, వేరుశెనగ కూడా పోయినవి. వీటివల్ల కూడా చాలడబ్బు జనుముమాత్రం పండినది.

కొన్ని బోర్లవున్న వరిగూడా దెబ్బతిన్నది. కనీఃఇప్పుడైనా వర్షంపడితే పదవ వంతైనా పంటటుంది.

ఈప్రాంతలో చెరువుల మరమ్మత్తుకు ప్రభుత్వం చాలుగుత్తులకుపైగా ఖర్చుపెట్టిందిగాని, వర్షంలేనిదాని వాటిక్రింద ఒక్క సెంటుభూమి కూడా సాగులేదు.

—రావిపాటి మహానంద.

** *** ***

కందుకూరు తా॥

మాచవరం, మోపాడు చెరువులక్రింద బొత్తిగాపోరం. చినపవని, పెదపవని, లింగసముద్రం, భడిపల్లె, కరవళ్ల, వీరరాఘవునికోట, వలదారు, గుడ్లూరు, పాకల, సోమరాజుపల్లె మొగు గ్రామ చెరువులక్రిందగూడా పూర్తిగా పోనవి.

క, శే మొదలగు రైలు రోడ్డుకు తూర్పు భాగానవున్నగ్రామాలలో సగంపంట పండవచ్చు.

గుడ్లూరుల్కాలో వర్షాలు తక్కువ. ఈ ప్రాంతంలోవభాగం [illegible] రాదుగాని అదీ పండదు. [illegible] సేస్తున జొన్నకు కూడా వర్ష[illegible] పశువులకులేదు. కంభం నుండి నాసా అగచాట్లుపడి తెచ్చుకొంటున్నారు. కూలీలులేవు. వరిగపో. ఇప్పుడైనా చినుకులు పడితే జొన్న కొ కొంత పండుతుంది. మిరపలేదు. ప్రభుత్వంవెంటనే రలీఫ్ పనులు [illegible] ప్రజలకు కావలసిఆహారధాన్యాలను సరఫరా చెయ్యకుంటే గాదరర పరిస్థితులు తప్పవు.

—యం ద్రావి పాలకృష్ణయ్య

*** *** ***

ఆత్మకూరు తా॥

ఫుల్లినీళ్లపల్లె మొదలు సూనిరువూరువరకు కిట్టా గ్రామాలు పండులేవి. [illegible]వ చెరువుల క్రింద అనగా, ఆత్మకూరు పుక్రింద అర్ధభాగం, మహిమలూరు నాల్గవభాగం పండుతవి. కలువాయి చెరువుక్రింద వర్షం కురిస్తే నాల్గవభాగమైనా పండుతుంది. లేకపోతే అదీ శూన్యమే. కలువాయి చెరువుక్రింద వేసిన రాగివారు నీరులేక, పశువులకై అమ్ముకొంటున్నారు. అనంత సాగరం చెరువుక్రింద పూర్తిగా ఎండిపోయింది. తూర్పు కంభంపాడు, బట్టేపాడు మొదలగు డెల్టాగ్రామాలలోగూడా పాతికపంట పండడంగూడా కష్టమే. వర్షం కురిస్తే జొన్న పండుతుంది. లేకపోతే లేదు. వర్షాభావంవల్ల ఆరిక పైరుపోయింది. పెసర, వులవ ఆశకూడాలేదు.

—కరణం పద్మనాయుడు

*** *** ***

ఉదయగిరి తా॥

ఈ సంవత్సరం సకాలంలో వర్షములు లేనందున బహు కొద్దిమందిమాత్రమే ముదురు మెట్టపైర్లు పెట్టారు. తర్వాత వర్షంలేక అవిగూడా ఎండిపోయినవి. మెట్టపైర్లలో ఆరుక ముఖ్యమైనది. ఈ సంవత్సరం అదిగూడా పూజ్యం. జొన్న అదును మించిదేగాని, వర్షంలేక ఎండిపోవుచున్నది. ఇక తోటపైర్లలో రాగి బావులనీరుతోడి పండించాలి. యిప్పడు బావులలోవుండునీరు కొద్దికొద్దిగా జాలకు మాత్రమే సరిపోతవి. పైరుపెట్టడంమాత్రం జరుగుతుంది గాని వర్షంలేకపోతే ఫలితం శూన్యమౌతుంది. ఇప్పటికే ఆహారపరిస్థితి విషమించింది. రూపాయపెట్టినా సేరుబియ్యం దొరుకుటలేదు. మెట్టధాన్యం రెండుసేర్లు యిస్తారుగాని, అవి లభించడం దుర్లభమవుతున్నది. ఇప్పటికే ఒకపూట పస్తులతో అల్లాడుతున్నారు. తాలూకా మొదటే తరుగుప్రాంతం. గత రెండు సంవత్సరాలలో గూడా వర్షాలులేవు. అంటే మూడు సం॥లు తాలూకా కరువుతో బాధపడవలసివస్తున్నది.

—భగెంకుల నరసింహం.

*** *** ***

—కొరవ 10వ పేజీలో

దర్శి తాలూకాలో కఱవు

కలెక్టరువద్దకు రాయబారం

దర్శి, పొదిలి, కనిగిరి మొదలగు మెట్టతాలూకాలలో ఏర్పడిన కరువుపరిస్థితుల విచారించుటకు నెల్లూరు జిల్లాకలెక్టరు, పుష్టు పాడిద్శను ఎగ్జిక్యూటివు యింజనీరు గారలు యీ తాలూకాలలో సంచరించిరి. వారు దర్శికిరాగా జిల్లా జమీన్ రైతు సంఘ కార్యదర్శి మహానంద యీ తాలూకాలలో ఏర్పడిన కరువుపరిస్థితుల వివరిస్తూ యీ క్రింది విధముగా తెల్పిరి. దర్శితాలూకాలోని పైర్లన్నీ పూర్తిగా వర్షంపై ఆధారపడినవేను. వున్న చెరువులన్నీ రిపేర్లులేకపోగా గడచిన సంవత్సరం పూర్తిగా తెగిపోగా ఇంజనీరింగుశాఖ 4 లక్షలు ఖర్చుచేసి బాగుచేసినా యీ సంవత్సరమంతా కలిసి 4, 5 అంగుళాలకన్న హెచ్చువర్షం లేనందున మాగాణి సెంటుకూడా సాగుకాకపోగా మెట్టపైరు ఎండిపోవడం, బొందుపోవడంజరిగింది. యిటీవల 30 సంవత్సరాలనుండి యీ విధంగా లేదు. గనుక యీ ప్రత్యేక పరిస్థితులగమనించి యీ తాలూకాను కరువుప్రదేశంగా ప్రకటించి బియ్యం, యితరధాన్యాలు విరివిగా సప్లయిచేసి ప్రతి సెంటరులో డిపోలుఏర్పరచి ప్రజలకు సహాయం చేయండి. ముఖ్యంగా యిచ్చట ముప్పాతిక ప్రజలంతా వ్యవసాయపనులతోపాటు, కూలీపనులుకూడా చేసుకొని జీవించుతారు గాన యీ క్రింది నీటివసతుల ఏర్పాట్లు, రోడ్లనిర్మాణము జరిగించకోర్తాను.

కరువుప్రదేశంగా ప్రకటించండి.

—కొరవ 10వ పేజీలో

"మెట్టతాలూకాలలో శిస్తు వసూళ్లు ఆపవలెను"

——0——

నెల్లూరులో జరిగిన రైతు ప్రతినిధుల సమావేశ తీర్మానం

నెల్లూరుజిల్లాలోని క్షామపరిస్థితులనుగూర్చి చర్చించుటకు గత 31 తేది సా॥ 4 గంటలకు 'జమీన్ రైతు' మేనేజింగ్ ఎడిటర్ చే సమావేశ పరుచబడ్డ జిల్లా శాసనసభ్యులు, రైతుప్రతినిధుల సమావేశం శ్రీ బొమ్మా శేషురెడ్డిగారి అధ్యక్షతన జరిగింది.

దర్శి, పొదిలి. కందుకూరు, ఆత్మకూరు, రాపూరు, వెంకటగిరి, సూళ్లూరుపేట మొదలగు తాలూకాలనుండి అనేకమంది రైతుప్రతినిధులు హాజరైరి. పదుగు రాజాలని వుదయగిరి, నాయుడుపేట ప్రాంతాలవారు, అచ్చటి స్థితిగతులను వ్రాసి పంపిరి.

తన కిదివరకే కార్యక్రమం నిర్ణయమైపోయి వుండడంవల్ల యీ సమావేశానికి రాజాలకపోవుచున్నానని, వర్షాభావంవల్ల మెట్టతాలూకాలు ఎండిపోయినవని తెలియుడం చాలా విచారణీయమని, ఆ తాలూకాలలో తాను త్వరలో పర్యటించ నుద్దేశిస్తున్నాని శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు ఒక సందేశమును పంపిరి.

జిల్లా పస్థితులను ఆయాతాలూకాల ప్రతినిధులవలన సమగ్రంగావిన్నతర్వాత, సమావేశములో యీ దిగువ తీర్మానములు గావించబడినవి.

నెల్లూరుజిల్లాలోని డెల్టా గ్రామాలుతప్ప, షుమారు 14, 15, వందలగ్రామాలు యీ సంవత్సరం పక్రమంగా పంటలు పండక పైర్లు ఎండిపోయేస్థితి ఏర్పడుచున్నదని, రైతులకు యిక ముందు కావలసిన ధాన్యం వగైరాలకుగూడా చిక్కు ఏర్పడుచున్నదని, కూలీలకు కూలీ దొరుకుట లేదని, పశుగ్రాసానికిగూడా యిబ్బంది ఏర్పడుచున్నదని, కావున మెట్టప్రాంతాలలోని శిస్తువసూళ్లను ఆపుదల చేయవలెననిన్నీ, మెట్టప్రాంతాలకు అవసరమైన ధాన్యం సరఫరాచేయవలసినదనిన్నీ, సదరు మెట్టతాలూకాలలో చెరు

—కొరవ 9వ పేజీలో



దర్శకుడు శాంతారాంగారి "దహేజ్" చిత్రం

చిత్రసమీక్ష

శాంతారాంగారి దర్శకత్వంలో తయారైన "దహేజ్" చిత్రం మొట్టమొదట బొంబాయిలో విడుదలైనప్పుడు అన్నటి ఫిలిం విమర్శకులలో వాదోపవాదాలు చెలరేగాయి. బాగా, ఓగా శేర్పిచెప్పాలంటే కొంచెం కష్టంగానే కనిపించిందట. మొత్తంమీద చాలా పత్రికలలో "దహేజ్" ప్రశంసించబడిందనే చెప్పాలి. విమర్శలెలా వున్నా విజయం మాత్రం లభించింది. ప్రజాదరణ పొందగలిగిన 1950 సంవత్సరపు విజయవంతమైన అయిదారు హిందీ చిత్రాలలో "దహేజ్" కూడా ఒకటి. (బర్సాత్, దహేజ్, మహల్, శీషమహల్, దస్తాన్— ఇవి 1950లో వ్యాపార రీత్యా గనీ కళావిషయికంగా గానీ విజయం పొందిన ఏ చిత్రాలు).

శాంతారాం పేరువిన్నప్పుడు, మిగతచిత్రాల మాట అటుండనిచ్చి, "రాంజోషి" వెంటనే నాకు జ్ఞప్తికివస్తుంది. అంతటి రమణీయమైన చిత్రాన్ని నిర్మించిన ఆ చేతులతోనేనా శాంతారాం "దహేజ్" నిర్మించాడు?

* * *

కాలగతి ననుసరించి శాంతారాం తన పద్ధతిని మార్చుకొన్నాడని బుజావు పరుస్తుంది—ఈ "దహేజ్". ప్రతిభావంతులైన క్రొత్త నటీనటులను వెలుగులోకి తెచ్చినవాడు, స్టార్ వాల్యూకు దాసోహం అనక తప్పింది కాదు. మాస్అప్పీల్ కోసం మోటు హాస్యం ఢోలక్ పాటలు, చమ్కాడ్యాన్సులు వీలైనంత వరకూ బలవంతంగా ప్రవేశపెట్టాడు... కానీ లోపాలు ఎన్నివున్నా "దహేజ్" నేటి చిత్రాల జాబితాలో చేర్చటం పాడిగాదు. ఉత్తమతరగతి చిత్రమని నిర్ణయించటమూ సమంజసంగాదు. కానీ, సదాశయంతో నిర్మింపబడినది గనుక తగినంత ఆదరంతో గౌరవించదగినదే ననవచ్చు.

ఆశయం మంచిదే. అయినా చిత్రం హృదయంగమంగా లేకపోవడం శోచనీయం. అనవసరంగా ప్రవేశపెట్టబడిన ఆ నాట్యాలు, ఏడుపుపాటలు, వికృతహాస్యం ఇటువంటివే, అసలు చిత్రంలో అందాన్ని పాడుచేశాయని అనిపిస్తుంది. కానీ

15 వ తేదీనుంచి కేంద్ర సెన్సార్ బోర్డు

ఈ నెల 15 వ తేదీనుంచి కేంద్ర ఫిలిం సెన్సారుబోర్డు పని ప్రారంభించగలదని మొరార్జీదేశాయి (బొంబాయి హోంశాఖా మంత్రి) పత్రికాప్రతినిధులకు తెలిపారు.

కేంద్ర ఫిలింసెన్సారుబోర్డు ప్రధాన కార్యాలయం బొంబాయినగరంలోనూ, ప్రాంతీయ కార్యాలయాలు కలకత్తా, మద్రాసు నగరాలలోనూ ఉంటాయి. ఈ సెన్సారుబోర్డు అధ్యక్షుడుగా పాట్నా హైకోర్టు రిటైర్డుజడ్జి శ్రీ అగర్వాల్ గారిని నియమించారు.

కేంద్ర సెన్సార్ బోర్డు ఆచరణలవల్ల [illegible] సెన్సార్ విధానంలోని [illegible] తొలగిపోవచ్చునని ఆశిస్తాం.

లక్ష్మీరాజ్యం చాల అదృష్టవంతురాలు

★

"సంసారం" ప్రొడ్యూసర్ కే. వే. కె. వి. కృష్ణగారు రేణిగుంటవద్ద కారు ప్రమాదంలో మరణించిన విషాదవార్త తంతిద్వారా తెలిసి శ్రీమతి లక్ష్మీరాజ్యం, వెంటనే కారులో బయలుదేరిందట. ప్రమాదంజరిగిన ప్రదేశం ఇంక మూడు మైళ్ళలో ఉండవగా, కారు చెట్టుకుఢీకొని దెబ్బతిన్నది. అదృష్టవశాత్తు లక్ష్మీరాజ్యం కారులోఉండిన తదితరులందరూ దెబ్బలేవీ లేకుండా తప్పించుకొన్నారట.

రాజ్యానికేగాదు, చిత్రాభిమానులకి కూడా ఎంతో అదృష్టమన్నమాట.



★ 'దహేజ్'లో 'చందా' అభినేత్రి జయశ్రీ

చిత్రజగత్

ఆమదర్శి

'బాక్సాఫీసు'దృష్టికి అవి అత్యవసరంగా తోచిందేమో? అంతేగాక అసలు కథలో బోనిర్యం లోపించింది. యదార్థజీవితానికి ఎంతోదూరంగా కనిపించే సంఘటనల వల్లనే ఈచిత్రం హృదయానికి హత్తుకోటంలేదు.

ప్రశంసనీయమైన అంశాలు "దహేజ్"లో చాలాఉన్నాయి. ముఖ్యంగా ఆవధూత్ సినిమాటోగ్రాఫీ అత్యద్భుతంగావుంది. భావభరితమై, ప్రజ్ఞతోకూడిన అతని ఛాయాగ్రహణం నిరుపమానంగా ఉన్నది. నటీనటుల అభినయ కౌశల్యం కూడా మెచ్చుకోదగివున్నది. అత్తగారిపాత్రను లలితాపవర్ చక్కగా పోషించింది. పృథ్వీరాజ్ ఇందుకు 'స్టేజీ'గా (రంగస్థలాభినయంవలె) నటించినట్లు అనిపించినా, అతడు బహు సమర్థతతో నటించాడు. ఉల్లాస్ కూడా నేర్పుతో వకీలు పాత్రను పోషించాడు, జయశ్రీ అభినయంలో పరిపూర్ణ సంతృప్తి లభించలేదు. కడపటిఘట్టంలో మాత్రం జయశ్రీ చాలాబాగా నటించింది. కరన్ దివాన్ కొంచెమైనా హృదయాన్ని కదిలించలేకపోయాడు.

సాంకేతికంగా చిత్రం హెచ్చు స్థాయిలో ఉంది. డైరెక్షన్, సినిమాటోగ్రాఫీ. ఎడిటింగ్ నేర్పుతో నిర్వహించబడ్డాయి.

శాంతారాం దర్శకత్వంలో నిర్మించబడ్డ రాజకమల్ కళామందిర్ వారి "దహేజ్"లో ఎన్ని లోపాలున్నా, సమాజంలో నాటుకొనిపోయిన ఒక ఘోరదురాచారాన్ని బహిర్గతం చేస్తోంది. కేవలం ప్రజలను దోచుకోవడమే ఉద్దేశంగా తయారవుతున్న నేటి చిత్రాలకూ దహేజ్ కూ హాస్తిమశకాంతరం వ్యత్యాసమున్నది.

సంక్షిప్తంగా "దహేజ్" కథ ఇది:—

పెన్షనర్ ఠాకూరు (పృథ్వీరాజ్) కూతురు చందాను (జయశ్రీ) వకీల్ (ఉల్లాస్) కుమారునికి (కరన్ దివాన్) ఇచ్చి వివాహం చేయడానికి నిశ్చయమైంది. మంగళసూత్రం కట్టబోయేసమయంలో దహేజ్ (కట్నము, కానుకలు) తక్కువైందని పెండ్లికుమారుని పక్షం ఆక్షేపించింది. కానీ పిల్ల వాడు ఎదురుతిరిగి, పిల్ల మెళ్ళో తాళికట్టాడు.



'మంగళ' భానుమతి

అత్తారింటికి వచ్చింది మొదలు, ఆ సాకుపెట్టి ఈ సాకుపెట్టి అత్తగారు కోడల్ని వేధించుకు తిన్నది. కొడుక్కు రెండో పెళ్ళిచేయాలని నిశ్చయించి కోడల్ని పుట్టింటికి తరిమేసింది. రెండో పెళ్ళి జరగవలసిననాడు పెళ్లికొడుకు మేడమీదనుంచిపడి మంచంపట్టాడు. ఆ కబురు తెలిసి చందా ఒక్క పరుగులో భర్తదగ్గరచేరి ఉప చర్యలు ప్రారంభించింది. అత్తగారు, అంతులేని ఆగ్రహావేశంతో, ఈర్ష్యతో చందాను బలవంతాన బయటకి గెంటడానికి ప్రయత్నిస్తుంటుంది. చందా భర్త మంచాన పడివున్న గదిలోపలినుంచి తలుపు బిగించుకొంటుంది. అత్తగారు తలుపు బద్దలుచేయడం, తలుపువిరిగి చందామీదపడడం ప్రాణాలుపోవడం మంచంమీదనుంచి భర్త క్రిందపడి మరణించడం. ఒక్క క్షణంలో అన్నీ జరిగిపోతాయి. అంతా విషాదాంతంగా పరిణమించిన ఆఖరు క్షణానికి ఇల్లు పూర్తిగా ఆ కట్నసి "దహేజ్" తీసుకొని ఠాకూరు వస్తారు. నావ [illegible]

[illegible]

జెమినీ 'మంగళ'

సాంకలి పండుగకు శుభ వస్తున్నది — "మంగళ" - "మంగళ" చేస్తే "మంగమ్మ శపథం" కాదుసుమండీ! కథదేఅయినా ఆతీరు వేరు, ఈ తీరు వేరు. మమ్మ పేరు కొంచెం నాజూకుగా మార్చుకొన్నది అంటే వసుంధర కాదుగా! "అపూర్వసహోదరుల్" దెబ్బతో అఖిలభారతంలోనూ ఢంకా మ్రోయించిన తెలుగు తార భానుమతి "మంగళ"గా హీరోయిన్. రంజన్ మనకు ఉండనే ఉన్నాడు. నవ్వుల రాయుడు "నా పతి" టిక్, రామచంద్రన్ కూడా ఇందులో ఉన్నా సూర్యప్రభ డాన్సులు చేస్తుంది, క్షేమ వినోదం పంచి పెట్టుంది అంటున్నారు.

జెమినీవారి నిర్మాణంలో కథకు క్రొత్త రూపం. సాంకల్ పండుగ దూరంలేదు. తిన బోతూ రుచులమాటెందుకు

సాహెబ్గారు జంపాధించారు

❊

"సంసారం" మాసం 29 తేదీన విడుదలైంది. ఈ పిక్చర్ మద్రాసు కృష్ణాటాకీస్ లో ప్రివ్యూచూపారు. విడుదలైన కేంద్రాల నుంచి శుభవార్తలు వస్తున్నాయి. ఈ చిత్రంతో మళ్ళీ ఎల్. వి. ప్రసాదుగారికి విజయం సాధించారన్నమాట.

శిశుగ్రంధాల చట్టం

వెల 2 అణాలు, పోస్టేజి 9 పైసలు

"జమీన్ రైతు" [illegible]

"స్త్రీలు స్వశక్తిచేత, దీక్షతో ఆందోళనజేసి విప్లవం దెచ్చి, హిందూ కోడ్ బిల్లు చట్టమగునట్లు చూడవలెను"

"ఆహార పదార్థముల వెలలు అమితముగా పెరిగిపోవుచున్నందున ప్రజలు ఆత్యవసర సామగ్రి కొని తినుటకు శక్తిలేక, మాడిపోవుచున్నారు. కాబట్టి, ఆశ్రద్ధచేయక, ప్రభుత్వమువారు నిర్ణీత క్రమానికి ధరలు తగ్గించుటకును, బ్లాక్ మార్కెటు వ్యాపారము అరికట్టుటకును, రేషనింగు తీసివేసి నప్పటికీ ధర కట్టుబాట్లను వెంటనే చర్య తీసు కొనవలసినదిగా కోరుచున్నాము"

"ప్రజలుకూడా ఆహారపరిస్థితిని చక్కచేయు టకు దొడ్లలో కాయగూరలుపండించి, పొగాకు, పసుపుపంటను తగ్గించి ధాన్యపుపంటను ఎక్కువ చేయమని కోరుచున్నాము"

నేడత్యంత ప్రధానమైన ఆహార సమస్యపై ఆంధ్రరాష్ట్ర మహిళాసంఘం పైవిధంగా తీర్మా నించింది.

హిందూకోడ్

మహిళాలోకానికి మిక్కిలి ముఖ్యమైన హిందూకోడ్ బిల్లు "ఇంతవరకు చట్టరూపముగాక పోవుట చాలా శోచనీయమనియు, ఇండియా పార్లమెంటు వెంటనే దీనిని చట్టముగా తెచ్చు టకు సర్వప్రయత్నములు చేయవలెననియు" తీర్మానించారు.

హిందూకోడ్ బిల్లుపై శ్రీమతి కడప రామసు బ్బమ్మగారు గంభీరంగా ప్రసంగించారు. దాదాపు ఎనిమిది తొమ్మిది సంవత్సరాలనుండి హిందూకోడ్ బిల్లు చట్టంగాకుండా నిల్వలో వుండడం అన్యాయమని, పట్టాభిలాంటి దేశనాయ కులు ఆధునికులనుకొనే మరికొందరు దీనిని వ్యతి రేకించడం శోచనీయమని, స్త్రీలు పురుషులతో పాటు సమానభాగస్వాములనే వుదారతనిర్ణ యాన్ని ఆక్షేపించడంకంటే సిగ్గుపడవలసిన విష యం మరొకటిలేదని యీ విషయంలో వుదారు లైన పురుషులు కొందరు మొండిపట్టుదల చాల అధర్మమని, స్త్రీలు స్వశక్తిచేత, దీక్షతో ఆందో ళనజేసి, విప్లవాన్ని తీసుకొనివచ్చి, ఇది చట్టమ య్యేట్లు చూడాలని రామసుబ్బమ్మగారు తీర్మా నాన్ని బలపరుస్తూ మాట్లాడిరి.

ప్రాథమిక హక్కులు

ప్రాథమిక హక్కుల విషయమై ఆమోదింప బడిన మరియొక ప్రధాన తీర్మానములో, ప్రభు త్వోద్యోగములలో నియమించుటయందుగాని విద్యాసంస్థయందు చేర్చుకొనుటలోగానీ, ఉద్యో గోచిత సౌకర్యముకేర్పరచుటయందుగానీ స్త్రీల



మహాసభల విజయానికి నిర్విరామంగా కృషిచేసిన శ్రీమతి ద్రోణంరాజు లక్ష్మీబాయమ్మగారు

ఆంధ్రరాష్ట్ర మహిళాసభ

నూతన కార్యవర్గము

1951 సంవత్సరానికి యీక్రింది కార్య వర్గాన్ని ఏర్పరచిరి.

కడప రామసుబ్బమ్మగారు (అధ్యక్షులు); ముల్పూరు చుక్కమ్మ; మనపాకం కమ లమ్మ (ఉపాధ్యక్షులు); సి. వెంకటలక్ష్మ మ. రమాదేవి (కార్యదర్శులు); జి. దుర్గాబాయి, పి. కామేశ్వరమ్మ, పాణకా కనకమ్మ, ద్రోణంరాజు లక్ష్మీబాయమ్మ (అభిమానులు); జిల్లాకు యిద్దరుచొప్పున కార్యవర్గంలోకి సభ్యులను తీసుకొనుటకు పై వారికి అధికారమిచ్చారు.

వ్య కిట్టాలు

సాంఘిక దురాచారాలనుఖండిస్తూ కొన్ని తీర్మా నాలుచేశారు. వరకట్నాలు తీసుకోటం చట్టరూ పంగా నిషేధింపబడాలని, సినిమాలలో మానవ జాతికి కళంకముతెచ్చే అసభ్యకరమైన దృశ్యాలను అరికట్టవలెననియూ, జుగుప్స కలిగించే బొమ్మ లతో, అమాయక హృదయాలను కలవించి శీల తాన్ని కంటకావృతం చేయగలిగే కోరికలను రేకెత్తించు కథలతో వెలువడుచున్న పత్రికలు నిషేధింపబడవలెననియూ, తీర్మానించారు.

ఇతర తీర్మానాలు

ఇదిగాక, ప్రతి జిల్లాయందు శిశు సంరక్షణా లయాలు, స్త్రీ శరణాలయాలు, వృద్ధాశ్రమాలు స్థాపించబడవలెననీ, సంతాన నిరోధ విషయమై వివాహితులైనవారికి వైద్యాలయములందు ఉచిత



సభకువచ్చిన సభ్యులు, సీతానగరం ఆశ్రమ నిర్వాహకురాలు

శ్రీమతి దీగుమ రిబు వి.

ఆంధ్రరాష్ట్ర మహిళాసభలో శ్రీమతి కడప రామసుబ్బమ్మ విజ్ఞప్తి



శ్రీమతి కడప రామసుబ్బమ్మగారు

యిన కారణమున ప్రభుత్వము భేదభావము చూపు చుండుట ఆశోచనీయమనియు, రాజ్యాంగ సూత్రములకిది వ్యతిరేకము గనుక కేంద్రప్రభు త్వమందుగాని, రాష్ట్ర ప్రభుత్వములందుగానీ, ప్రభుత్వ సహాయముపొందిన ఏ సంస్థలలోగాని స్త్రీలమీద భేదభావముతోకూడిన ప్రవర్తనల, శాసనములు అమలు జరగకుండా వెంటనే రద్దు చేయబడుటకు భారత ప్రభుత్వం వెంటనే ఖచ్చి తమైన ఏర్పాట్లు చేయవలెననియు తీర్మానింప బడినది.

స్త్రీల ప్రాతినిధ్యం

రాబోవు ఎన్నికలలో ఎక్కువమంది స్త్రీలు పాల్గొనవలెననియూ, కనీసం నూటికి 25 స్థానా లయినా లభ్యమయ్యేటట్లు పార్లమెంటరీ బోర్డు వారు స్త్రీ సభ్యురాండ్రను నియమించాలని కూడా తీర్మానించబడినది.

సానుభూతి

మహర్షి అరవిందయోగి, బెర్నార్డ్‌షా కవి, సర్దార్ పటేల్, యజ్ఞంరెడ్డి వెంకూష్ణమ్మగారల మరణానికి సానుభూతి ప్రకటిస్తూ ప్రవేశపెట్ట బడిన తీర్మానాలు మౌనంగా ఆమోదించబడ్డాయి.

సలహాలను ఇచ్చుటకు అవసరమనీ, బిచ్చగాళ్ళ సమస్యను ప్రభుత్వం సక్రమంగా ఎదుర్కొని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడవలెనని, కాస్మెటిక్ వ్యాధి విషయంలో కూడా ప్రభుత్వం శ్రద్ధ చూపాలని, కస్తూరిబాయి విద్యాలయాన్ని హోం సైన్సు కాలేజీగా ఆంధ్ర యూని వర్సిటీవారు చేయవలెనని తీర్మానించబడినది.

అఖిలభారత మహిళాసభ కార్యవర్గములోనూ రాష్ట్రసంఘ కార్యవర్గములోనూ ప్రతి మహిళా సంస్థాపనకూ ప్రాతినిధ్య మివ్వవలెనని కూడా తీర్మానించారు.

దక్షిణాలనదులు విద్యుచ్ఛక్తి ప్రాయములవల్ల ఈశాఖ తృప్తికరంగా నిర్వహించబడలేదు. ఈ పరిస్థితిని, గ్వాలియర్ అఖిలభారత మహిళాసమా వేశపు అధ్యక్షురాలి కెరింగింపగా, అప్పటి నిబంధ నావళి సభ్యురాలు శ్రీమతి కామేశ్వరమ్మ, కమలా దేవిగార్లున్నా రాష్ట్రశాఖయొక్క సమావేశమును అఖిలభారత మహిళా సమావేశపు కేంద్ర కార్య దర్శినియైన రక్షాసాదాన్ గారియింట ఏర్పాటు చేసిరి. శ్రీమతి ఊర్మిళా మెహతా గారు యీ సమా వేశమునకు ప్రత్యేకముగా చెన్నపురికి వచ్చిరి. వివిధ ఆంధ్రజిల్లాలనుండి 23 సభ్యురాండ్రు సమా వేశమునకు వచ్చిరి.

సమావేశమైన సభ్యురాండ్రు ఏకగ్రీవ ఆమోద ములో అధ్యక్షురాలు. శ్రీమతి కామేశ్వరమ్మ గారు కన్వీనరుగా, శ్రీమతి ద్రోణంరాజు లక్ష్మీ బాయమ్మ, విజయనగరం మహారాణీగారలతోను చేరిన ఒక కమిటీని నియమించిరి. ఈ కమిటీవారు ప్రతిజిల్లాలోనూ క్రొత్తఎన్నికలు జరిపి, క్రొత్త

ఆంధ్రరాష్ట్ర మహిళాసభ ఉపసంఘ నివేదిక



సభా ప్రారంభకులు

శ్రీమతి పి. కామేశ్వరమ్మగారు

కొన్ని అసాధారణ పరిస్థితులలో మేమీ సంఘనివేదికను సమర్పిస్తున్నాము

1948-49 లో రాష్ట్రశాఖ అధ్యక్ష కార్య

కమిటీలను ఏర్పాటుచేయవలసినదిగా కోరబడిరి. ఆప్రకారంగా ఈ సభ్యురాండ్రు రాజమండ్రి, ఏలూరు, గుంటూరు, నెల్లూరు, కడప, అనంత పురం, కర్నూలు, చిత్తూరులకువెళ్ళి జిల్లాసంఘాల ఎన్నికలుజరిపినారు. విశాఖపట్టణజిల్లానుండి సకా లంలో వార్తరానందునను, కొంత చిక్కులవల్ల విజయవాడలోనూ క్రొత్తఎన్నికలు జరుగలేదు. గాని విజయవాడ మహిళాసంఘంలో ఒక బహి రంగసభ జరుపబడినది. ఇతరస్థలాలలోకూడ బహి రంగసభలు జరిపించి, సభ్యురాండ్రనుచేర్పించి, నిర్వాహకవర్గాల ఎన్నికలు జరిపించడమైనది.

రాజమండ్రిలో శ్రీమతి ఎల్. వి. లక్ష్మీ గారు సెక్రటరీ గా వున్నప్పుడు 71-11-0 చందా పనులు ఏలూరు దివ్యాను మాకు అప్ప గించిరి. ఏలూరులో శ్రీమతి చుక్కమ్మగారు వద్ద పుస్తకాలు 1948 వ ఏటా సులో జరిగిన రాష్ట్ర సంఘపు జమ, ఖర్చుల ను వప్పగించిరి కడపనుండి ఖర్చుల ను పంపబడినవి. దెబ్బ మిగులలేదు. గుంటూరులో శ్రీమతి వి. రాజ్య

—కొనసాగింపు 9 వ పేజీలో

సిద్ధ మకర ధ్వజము

యిది ఆయుర్వేద ఔషధములలో అత్యు త్తమ మైనది. యిది ధన్వంతరునిచే సిద్ధులకు ప్రసాదింపబడినది. కావుననే దీని పేరు "సిద్ధ మకర ధ్వజ" మని పిలువబడు చున్నది. దీనిని సేవించినయెడల అగ్నిమాంద్యము, పరిణామశూలలు, క్షయ, అన్ని విధములైన ఉష్ణములు, కంఠవ్యాధులు, అండవృద్ధి, పోదకాలు, నాడీక్షీణము (నాడులపు), గుహ్యవ్యాధి, ధగందరము, సమస్త వాత వ్యాధులు నశించును.

మంచి జఠరదీప్తి నిచ్చును. వీర్యవృద్ధిని కలిగించుటలో అసమానమైనది. ముసలితనంను బాపును. జ్ఞాపకశక్తిని కలిగించును. అది ఇగి యువ నేల, సమస్తవ్యాధులను నశింపజేయు రాజౌషధము. ఎక్కువ పత్యము లేదు. లెక్కువ వివరములు మందుతో పంపబడును.

వారండినములకు సరిపడు మందు రు 10/- లకును. వి. పి. ఖర్చులు ప్రత్యేకము. సలహాలు ఉచితముగా లభించును.

మావద్ద యింకను సమస్త ఔషధములు దొరకును.

రక్తపుపోటు — పక్షవాతము మున్నగు వ్యాధులకు ధారాచికిత్స చేయబడును.

—: వివరములకు :—

డా॥ జె. నారాయణయ్య, L. I. M.
ది ఇండియన్ ఫార్మస్యూటికల్స్,
(గవర్నమెంటు రికగ్నైజ్‌డ్)
నెం 165 రు, తిప్పరాజువారివీధి — నెల్లూరు.

తెనాలి డి॥ ము॥ కోర్టులో
Guntur D. M. C. File
O. S. 670 of 44 E. P. 284 of 49

వులుగుండం లక్ష్మీనరసుబాయమ్మ —డిక్రీహోల్డరు.
వులుగుండం కేశవరావు —జడ్జిమెంటు డెటరు

డిక్రీహోల్డరు తరఫు దాఖలుచేసిన పెద్యూలు గుంటూరు డిస్ట్రిక్టు చేబ్రోలు సబ్ రి॥ యిలాకా మామిళ్లపల్లి గ్రామంలోని జడ్జిమెంటు డెటరు తా॥ 1st Charge ఇవ్వబడి వేలం కావలసిన స్థిరాస్థి వివరం: డి॥ నెం 160 రు, రు 31—5—0 లు శిస్తుగల యం 6—96 ట్లలో పడమరపంపుకు హద్దులు: [తూ] వులుగుండం రామారావు [ద] వులుగుండం అగస్త్య రావుగారిభూమి [ప] కొండేరుమర్రు కాల్వ [ఉ] వెలంపల్లి రామస్వామిపంపు. ఈ మధ్య యం 2—3½ సెంట్లు యీ వాంపల్లంలో యం 1—0 ఒక యకరం భూమి. కిమ్మతు రు 4000—0—0 లు.

వేలం 22—1—51 తేది. ఫ॥ హి॥ 29—1—51 తేది.

—డి. శావనారాయణ—డి॥ హో॥ అడ్వకేటు.

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో
E.P. 190 of 50 S.C.S. 450 of 45.

అంకిరెడ్డి రామయ్యరెడ్డి ... —వాది.
(1) సత్తికేటు లక్ష్మి (2) ఆ నాగడు (3) ఆ కృష్ణుడు (4) ఆ రాముడు. 3, 4 మై॥ గా॥ తల్లి (1) ఆ లక్ష్మి ... —ప్రతివాద్లు.

యీ పైకంటున వాది మీ తాలూకు జప్తికాబడిన స్థిరాస్థియొక్క విక్రియమునకుగాను మనవి చేసు కొన్నాడు. గనుక విక్రయప్రకటనయొక్క మరకు గాన్నుయిందుటకు గాను 12-1-51 తేదికి కేసు ... సినదని ఇందువల్ల మీకు తెలుపడమైనది.

—అల్లాడి సుబ్రహ్మణ్యం,
వాదిఅడ్వకేటు.

పెళ్లికట్నం రు 16 లు

చెన్నూరు శ్రీ పోకూరు వెంకటసుబ్బయ్య శ్రేష్ఠిగారి పుత్రిక సౌభాగ్యవతి వెంకటశేషమ్మకు, సైదాపురం శ్రీ గునుపాటి రాజగోపాలుకు గత 31 తేది చెన్నూరులో జరిగిన వివాహసందర్భంలో వెంకటసుబ్బయ్యగారు 'జమీన్ రైతు'కు రు 16 లు విరాళమిచ్చి సాయపడినందులకు కృతజ్ఞులము.

వధూవరులకు భగవంతుడు సుఖముల నొసగుగాక! —నెల్లూరు వెంకటగ్రామాహాయుడు, పత్రికాధికారి.

ముఖ్యసవరణ

17—11—50 జమీన్ రైతు సంచికలో "ఆరోగ్య సంరక్షణకు అనుసరించవలసిన ఆహార నియమాలు" అన్న డాక్టరు శ్రీ గురుస్వామి మొదలియారుగారి వ్యాసములో—

గెనుసుగడ్డలు, ఊర్లగడ్డలు, మోహానదుంపలు వీటిలో 'సి' విటమిన్ ఎక్కువ హెచ్చుగా నున్నది గాన స్కర్వీవ్యాధి రాకుండాచేయును అని వుండవలసిన దానికిబదులు పొరబాటుగా ఏ వ్యాధీ రాకుండాచేయును అనియును.

నంజు లేక ఉబ్బు రోగము అను విషయము క్రింద: "ఐరోపా అమెరికా ఖండములవారికి పండ్లు చాలా పాడుగా నుండును" అని వుండవలసిన దానికిబదులు పొరబాటుగా బాగా నుండును అనుయును అచ్చుపడినది.

పాఠకులు పొరపాట్లను గమనించవలెను.

—సంపాదకుడు

జమీన్ రైతు

5—1—1951 శుక్రవారము
విక్రృతి మార్గశిర బహుళ త్రియోదశి

నెల్లూరు జిల్లాలో క్షామం

★

నెల్లూరుజిల్లాలోగూడా యీసంవత్సరం క్షామ మేర్పడే సూచనలు కానవస్తున్నవి.

వర్ష ప్రతికూలంవల్ల అన్ని మెట్టతాలూకాలలో పూర్తిగా ఎండిపోయినట్లు వివిధ తాలూకాలనుండి మాకందిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

ఈ మెట్టతాలూకాలలో ఎక్కువ ప్రదేశంలో అసలు సాగుబడే కాలేదు. చెరువులక్రింద, బావులక్రింద, వర్షాధారంతో అచ్చటచ్చట పెట్టినపైర్లు, యిప్పటివరకూగూడా వర్షాలు లేందున ఎండిపోతున్నవి.

ఈ మెట్టతాలూకాలలో కొన్ని గత నాలుగైదు సంవత్సరాలనుండి కటికక్షామంతో బాధపడుతున్నవి.

ఇప్పటికే యీ తాలూకాలలో తిండిగింజలు దొరకక, కూలీలు లభించక గిజగిజలాడుతున్నారని మొన్న 31 తేది జరిగిన రైతుల సమావేశంలో ఆ యా తాలూకాల రైతుప్రతినిధులు వివరించారు.

ఈ పరిస్థితులు విషమించకముందే, మెట్టతాలూకాలన్నిటిలో పర్యటించి, యదార్థపరిస్థితులను స్వయంగా తెలుసుకొని, ప్రభుత్వం తీసుకోవలసిన చర్యలనుగూర్చి సూచించుటకు మొన్నటిరైతుల సమావేశంలో ఒకకమిటీ నియమించబడింది. జిల్లాలోని అందరు శాసనసభ్యులు, ముఖ్యనాయకులు యీ ప్రాంతాలలో పర్య

రాష్ట్ర మహిళా మహాసభలు విజయవంతంగా జరిగాయి

ఆంధ్రరాష్ట్ర మహిళాసభలు గత 29, 30 తేదీలందు నెల్లూరులో విజయవంతంగా జరిగినవి.

అన్ని తెలుగుజిల్లాలనుండి ముఖ్యమైన మహిళలందరు సభలకు ప్రతినిధులుగావచ్చారు. మద్రాసు ఆంధ్రమహిళాసభనుండికూడా చెన్న ఘంటమ్మ ప్రభృతులు విచ్చేశారు. రాష్ట్రసంఘ మాజీ పెద్దల్లు శ్రీమతి తెన్నేటి రత్నమాంబ, కొండా పార్వతీదేవిగారలుమాత్రం రాలేదు.

రెండురోజుల సభలకు మహిళలు వేలకువేలు హాజరయ్యారు.

మొదటిరోజు ఆహ్వాన సంఘాధ్యక్షురాలు శ్రీమతి పొణకా కనకమ్మగారు అతిథులకు స్వాగతం చెప్పారు. వారి వుపన్యాసాన్ని శ్రీమతి రాణిరాజు లక్ష్మీనరసాయమ్మగారు చదివారు (వీరి వుపన్యాసం గతవారపు జమీన్ రైతులో ప్రకటించబడింది— సం॥ జ॥ రై॥)

అధ్యక్షులు దుర్గాబాయమ్మగారు వ్రాసిన వుపన్యాసాన్ని చేతబట్టుకొని, దాని ప్రమేయంలేకుండా అన్ని సమస్యలపై ఆశువుగా, గాంభీర్యంగా ఆమె మ్మలందించిన వుపన్యాసకులను సైతం మరపించే రీతిగా వుపన్యాసం దొర్లించింది. వందలకొద్దీ హాజరై యుండిన ఆ మహిళామణుల జాగృతి ఆమెలో ఆ వుత్సాహం, గాంభీర్యం పెల్లుబికించేనో! మగవారు ఒట్టి పోచుకోలులు, మహిళలు ఎచ్చటుచేరినా ఎంతో నిర్మాణకృషి జరుగుతుందిఅనే ఆమె అభిప్రాయాన్ని, తనవుపన్యాస చాతుర్యంద్వారా బలపరచుకొంది.

ప్రారంభకులు కామేశ్వరమ్మగారి వుపన్యాసం "నిండుకుండ"లా సాగింది. ఆహారసమస్య మెంటించి, జిల్లాను ఎదుర్కొంటున్న కాటక నివారణకు తగినవిధంగా కృషిసల్పడం చాల అవసరం.

మద్రాసుప్రభుత్వం పంటలు నష్టమై, క్షామపరిస్థితులేర్పడుతున్న కొన్ని జిల్లాలపేర్లు ప్రకటించి, వాటిలో జిల్లా కలెక్టర్లు సంచారంచేసి, తీసుకోవలసిన చర్యలనుగూర్చి సూచించమని ప్రభుత్వం నియోగించింది. కాని అందులో ఎందువల్లనోగాని, నెల్లూరుజిల్లా పేరు చేర్చబడలేదు. అంటే, మన జిల్లాలోవున్న యదార్థపరిస్థితులు ప్రభుత్వ దృష్టికి పోలేదని అర్థం. జిల్లా కలెక్టరు దర్శి, పొదిలి తాలూకాలలో పర్యటించారుగాని, అచ్చటున్న పరిస్థితులు చేసి, ఆయన వెలిబుచ్చిన అభిప్రాయంవేరు. పూటపూట తిండికిగండమౌతున్న ఆ ప్రాంతాల్లో, రెండు నెలలవరకు తగినంతధాన్య మున్నదని, క్షామంలేదని, పత్రికాప్రకటనలు అతిశయోక్తులతో కూడివవని, కలెక్టరు ప్రకటించడం ఆశ్చర్యకరంగావుంది. జిల్లా అధికార్ల అంచనాలు యీ విధంగావుండగా, రాష్ట్రప్రభుత్వ దృష్టిలోనికి మన జిల్లా ఎట్లా వస్తుంది?

ఆర్థికమంత్రి గోపాలరెడ్డిగారు త్వరలో, యీ తాలూకాలన్నీ పర్యటించనుద్దేశించడం ముదావహం. ఆయన యీ పర్యటన యీ కటువు పరిస్థితుల్లో జిల్లాకు ఎంతో సహాయకారి కాగలదని మేం మాశిస్తున్నాము.

జిల్లాఅధికార్లు కూడా వున్నపరిస్థితుల యదార్థాన్ని గుర్తించి, తోడ్పడగలిగితే, తక్షణం తగినచర్యలు తీసుకొనుటకు అవకాశముంటుంది. దీనికి అధికార్లు పూనుకోడం వారికి కర్తవ్యమై ధర్మం.

దలు అన్ని సమస్యలపట్ల ప్రభుత్వ వైఖరిని ఆమె విమర్శించింది. స్త్రీల నెదుర్కొంటున్న అనేక సమస్యలనుగూర్చి వివరించి, వాటి పరిష్కారానికి మహిళలందరు సంఘటితంగా కృషిచేయాలని ఆమె వుద్బోధించింది.

మొదటిరోజురాత్రి శ్రీ కస్తూరిదేవి విద్యాలయం బాలికల "అశోక" దృశ్యం. హేమ పూజానృత్యం. అప్పాంధూకంపం బుర్రకథ ప్రేక్షకుల వినోదార్థం ప్రదర్శించబడినవి.

30 తేది తీర్మానాలమీద చర్చజరిగింది. హిందూకోడ్ బిల్లు, పౌరస్వత్వాలు, యెన్నికలు స్త్రీలప్రాతినిధ్యం మొదలగు తీర్మానాలమీద తీవ్రచర్చలు జరిగాయి.

రాత్రి ఆహ్వానసంఘంవారి దృశ్యాలు కొన్ని వుండినవి. ధైర్యంగా ముందుకువచ్చి నాటకము వేయుటకు పూనుకున్నారని ప్రోత్సాహదృష్టితో అభినందించడం తప్ప, వాటిలో ప్రశంసింపదగింది ఏమి కనపడదు. — మా. వి.

గవర్నరు సంచారము

శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారి ప్రకటన

గవర్నరుగారి సంచారము కొందరు ధనవంతులు స్వంతఇండ్లకు గవర్నరుగారిని విందుకు పిలిచి కలెక్టరుతో ఏర్పరచుకొన్నారు అని నేను ఆక్షేపిస్తూ వ్యక్తులయిండ్లకు పోరాదని గవర్నరుగారికి తెలిపినాను. వారు న్యాయమైన మనస్సుతో విందులు వదలుకున్నారు. నా ఆక్షేపణ "వ్యక్తిగత కారణాలవల్ల" అని "జమీన్ రైతు" వ్రాస్తూ పటేల్ గారి మరణంవల్ల శ్రీ గవర్నరుగారు ఆపుకున్నారని వ్రాసింది, మంచిదేకాని అట్లయితే కలెక్టరుగారి బంగళాలో కొందరు అతిథులుచేసే తోట పార్టీకిమాత్రం! ఎందుకు గవర్నరుగారు సమ్మతించారు. దానికి పటేలుగారి మరణం అడ్డంరాదేమో. ఈ విందుకుకూడ నా ఆక్షేపణ తెలిపాను. పటేలుకారణంచూపిస్తూ నా ఆక్షేపణలో వ్యక్తిలేదు. గతియూలేదు.

కాంగ్రెసు ప్రభుత్వంలో ఏ అధికారి చేయకూడని పనే గవర్నరుగారు మానుకొని కీర్తివంతులైనారు.

మరొకమాట, శ్రీ గవర్నరుగారు జిల్లాకువచ్చినపుడు సోమశిలవద్ద 150 కోట్లతో కట్టబోయ్యే పెన్నా కృష్ణ ప్రాజెక్టు, కందుకూరు డివిజన్ ఆత్మకూరుతాలూకాలోని కఱవు ప్రాంతాలు చూపించవలెకాని మైకామైనర్ల మేడలు నెల్లూరు ట్రంకురోడ్డు చూపిస్తే ఏంవస్తుంది?

నెల్లూరులోని కుబేరాపేట రోడ్డు బాగైనందుకు సంతోషం. అదేకారుతో దుర్గంధభరితమైన మా కొట్టు కక్కనుదొడ్డిగామార్చిన స్వతంత్ర ఉద్యానవనంకూడా చూస్తారని నమ్ముతాను.

నాటకానికి టిక్కెట్లు అధికార్లు విక్రయించకూడదని గవర్నరుగారికి తెలిపాను. అమ్మవలదని కలెక్టరుకు తెలిపారు.

జమీన్ రైతు
సంవత్సరం చందా, 10—0—0
అర్ధ సం॥ర చందా 5—0—0

గవర్నర్ భావనగర్ రాజాకు సింహపురి ఘన స్వాగతం

స్వతంత్ర భారతదేశంలో, ప్రప్రథమ భారత గవర్నర్ భావనగర్ రాజా మొదటిసారిగా నెల్లూరు పర్యటనానికి రాగా, సింహపురి ఘనమైన స్వాగతమిచ్చింది.

4 తేది సాయంకాలం 4 గంటలకు దర్గామిట్టలోని ఎగ్జిక్యూటివ్ యింజనీరు బంగళానుండి, జిల్లా అధికార్లు, జిల్లా నాయకులతో 'స్టేట్ డ్రైవ్' ప్రారంభమై చిన్నబజారు ట్రంకురోడ్డులమీదుగా, టౌను హాల్ చేరారు. దాదాపు ఈ 3, 4 మైళ్లదూరము రోడ్డునకిరు ప్రక్కల వేలకువేలు ప్రజానీకం ఆయనదర్శించి తమ సుహృద్భావ శుభాకాంక్షలను అందజేసింది. ఈ దారిఅంతా చక్కగా అలంకరించబడింది. చిన్నబజారులో మార్వాడీ వర్తకులు, బెనారస్ హాలు యజమానులు, ట్రంకురోడ్డులో 'నందనం' చంద్రభవన్‌లు కలసి చలువ పందిళ్లువేసి గవర్నరుకు ప్రత్యేక సన్మానం జరిపారు.

సా॥ 4-30 గం॥కు టౌనుహాల్లో మునిసిపాలిటీ, జిల్లాబోర్డులు గవర్నరుకు సన్మానపత్రము సమర్పించారు. అందులో మునిసిపాలిటీ నీటి సదుపాయము, మురుగునీరుకవసతి, ఎలక్ట్రిసిటీ, ప్రభుత్వ తాఖీదార్లు, జీతాలనిర్ణయములో స్థానిక-సంస్థల నౌకర్లకు చూపబడుతున్న భేదాలనుగూర్చి ప్రస్తావించబడింది. జిల్లాబోర్డుకూడా అనేకవిషయాలను గూర్చి, రెండు పేజీలలో ఏకరువు పెట్టింది.

గవర్నర్ మాట్లాడుతూ, యీ కోరికలను తన మంత్రులకు నివేదించగలనని చెప్తూ, రాబోవు ఎన్నికలు బ్రహ్మాండంగా జరుగవలసివున్నవిగాన, దానికి తగినవిజ్ఞానాన్ని ప్రజలలో కలిగించే బాధ్యతను స్థానికసంస్థలుకూడా వహించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికలు యీసంవత్సరాంతంలోగూడా జరిగేది అనుమానాస్పద మన్నట్టుగా అభిప్రాయం వెలిబుచ్చారు. ఎన్నికలకు సంబంధించిన కార్యకలాపాలను మన రాష్ట్రానికి సంబంధించినంతవరకు గోపాలరెడ్డిగారు సమర్థనీయంగా నిర్వహిస్తున్నారనిరి—

హాజరైన మునిసిపల్ కౌన్సిలర్లు, జిల్లాబోర్డు సభ్యులు గవర్నర్ దంపతులకు పరిచయం గావించబడిరి.

తదనంతరం, శ్రీ తిక్కవరపు రామిరెడ్డిగారి అధ్యక్షతనవున్న శ్రీ రమణ భక్తబృందంవారు, ప్రోగ్రెసివ్ యూనియన్‌కు సమర్పించిన మహర్షి చిత్రపటాన్ని గవర్నర్‌గారు బహిర్గతపరచిరి. చిత్రపటాన్ని స్వీకరిస్తూ, యూనియన్ చరిత్రను శ్రీ ఆర్. యల్. రెడ్డిగారు వివరించిరి. తాను రచించిన మహర్షి ప్రశంసా పద్యాలను శ్రీ దుర్భా రామమూర్తిగారు చదివిరి.

తర్వాత హరిజన బాలికా హాస్టల్ నూతనభవనానికి శంకుస్థాపనగావించిరి. కార్యదర్శి అన్నపూర్ణమ్మగారు హాస్టల్ గావిస్తున్నకృషిని, దాని అవసరాలను గవర్నర్ దంపతులకిచ్చిన స్వాగత పత్రంలో వివరించిరి. మహారాణీగారు జవాబులో యీ కమిటీవారి సేవను ప్రశంసించిరి. రైస్ వ్యాపారస్థులు గవర్నరుద్వారా యీ హాస్టలుకు యిచ్చిన రూ 200 ల విరాళాన్ని కలెక్టరుగారు సమర్పించిరి.

సా॥ 6-30 కు రంగనాయకులస్వామిని సందర్శించి, తీర్థప్రసాదములనుపుచ్చుకొని బసకుచేరిరి.

5 తేది వుదయం 9-5 గం. శ్రీ కస్తూరిదేవి విద్యాలయంలో నిర్మింపబోవు శ్రీ మొల్లమాంబా గ్రంథాలయ భవనానికి శంకుస్థాపన గావించి, హాస్టలు, స్కూలు భవనాలను సందర్శించిరి.

గవర్నర్ దంపతులతో శ్రీ గోపాలరెడ్డి దంపతులుకూడా పర్యటిస్తున్నారు.

గవర్నరులో పార్లమెంటుసభ్యుడు శ్రీ బెంగల్లు కోదండరామరెడ్డిగారు జరుపబోయే యింటర్వ్యూలో జిల్లా ఆహార పరిస్థితి, కృష్ణా పెన్నార్ ప్రాజెక్టు నిర్మాణావశ్యకత, మొదలగు అనేక విషయాలనుగూర్చి నివేదిస్తారని తెలుస్తున్నది.

గవర్నర్ సంచారంలోని విశేషాలు వచ్చేవారం. —మా. వి.

నెల్లూరు వార్తలు

లైసెన్సుల రద్దు

పర్మిట్ లేకుండా వడ్లుదెయ్యడం మొదలగు చట్టవిరుద్ధచర్యలకు దంపూరు అన్నపూర్ణ రైసుమిల్లును రెండునెలలు; వరిగొండ వెంకటేశ్వర రైసుమిల్లును మూడునెలలు; మైపాడు రాధాకృష్ణ రైసుమిల్లును ఒకనెల; చెన్నపల్లిపాళెం సాయిబాబా రైసుమిల్లును మూడునెలలు; ఈదూరు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర రైసుమిల్లును ఒకమాసము సస్పెండు చేసినట్లు జిల్లా సప్లయిఆఫీసరు శ్రీ కె. యస్. ప్రకాశరావుగారు తెల్పుతున్నారు.

డి. యస్. ఓ. మార్పు

జిల్లా సప్లయిఆఫీసరు శ్రీ కె. యస్. ప్రకాశరావు గారిని రివిన్యూబోర్డు అసిస్టెంటు సెక్రెటరీగా బదిలీ చేశారట. వారికిబదులు డి. రామచంద్రరావు గారిని డి. యస్. ఓ. గా నియమించారని తెలుస్తున్నది.

బస్సు ప్రమాదం

గత 26 తేది నెల్లూరునుండి పోతున్న ఓ బస్సుకు వెంకటాచలంకు దక్షిణంగా 1½ మైలులో ఒక లారీ ఢీకొనగా; గూడూరు సార్జంటు భార్యకు కుడిచెయ్యి విరిగిందని, మరికొందరకు చిన్న గాయాలని తెలుస్తున్నది.

కౌమారభృత్య వైద్యశాల

పై వైద్యశాలకు శ్రీ దర్శి గురుస్వామిశెట్టిగారు వార్షిక విరాళము రూ 25 లు యిచ్చుటేగాక, రూ 100 లు వెలగల ఫర్నిచర్ యిచ్చి సహాయపడినందుకు కృతజ్ఞత తెల్పుతూ, ఇదేవిధంగా అందరూ సహాయపడమని శ్రీ వీటూరు శ్రీనివాసాచార్యులుగారు విజ్ఞప్తిచేస్తున్నారు.

షాపులచట్టం

సంక్రాంతిపండుగను పురస్కరించుకొని, 7 తేది మొదలు పదిరోజులు మద్రాసు షాపులచట్టం లోని 7 (1), 11 (1) సెక్షన్లను తాత్కాలికంగా తొలగిస్తూ లేబర్ కమీషనర్ శ్రీ సి. జె. రెడ్డిగారు ప్రకటిస్తున్నారు.

అవి – ఇవి

సింహపురి విజ్ఞానసమితి ఆధ్వర్యాన శ్రీ దుర్భా సుబ్రహ్మణ్యశర్మగారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీ చిన్మయానంద స్వాములవారు జీవేశ్వరుల సంబంధమునుగూర్చి వుపన్యసించిరి.

* * *

మైకా వెల్ఫేర్ శాఖవారి యాజమాన్యాన గత వారంలో కలిచేడు, సైదాపురం, పర్రకుంట గ్రామాలలో నెల్లూరు డ్రామా ఎకాడమీ వారి వినోద ప్రదర్శనములు యివ్వబడినవి. డాక్టర్ చంద్రశేఖరం, శ్రీమతి లక్ష్మీకాంత, బందరు విద్యార్థులు కొందరు పాల్గొని మైకా కూలీలకు ప్రజలకు ఎంతో ఆనందమునుకూర్చిరి.

* * *

యం. డి. యల్. 442 లారీలో, గడ్డికింద కూర్చొని సైదాపురం ప్రయాణమైపోతుండిన ఆరు బియ్యపు బస్తాలను నెల్లూరు తాసీల్దారు పట్టుకొన్నాడట.

మెట్టతాలూకాలను కఱువు ప్రాంతంగా ప్రకటించండి!

నెల్లూరు జిల్లాబోర్డు తీర్మానం.

3-1-51 తేది శ్రీ బేమారెడ్డి శ్రీనివాసులురెడ్డిగారధ్యక్షతన జరిగిన నెల్లూరు జిల్లాబోర్డు సమావేశంలో, జిల్లాలోని మెట్ట తాలూకాలను క్షామ ప్రాంతంగా ప్రకటించి, శిస్తువసూళ్లు ఆపుదలచేస్తూ, అవసరమైన తిండిగింజలు సరఫరాచేసి, కఱువుపనులు చూపించమని ప్రభుత్వాన్ని కోరుతూతీర్మానించబడింది. విద్యాపన్నును 0-3-0 కు పెంచవలసిందిగాను; కావలి, వుదయగిరి, ఆత్మకూరు, కనిగిరి, పొదిలి తాలూకాలమీదుగా పడుగుపాడునుండి కంభమునకు రైల్వేలైను వేయుటలో, కేంద్ర ప్రభుత్వంతో సంప్రతించుటకు పార్లమెంటుసభ్యుడు శ్రీ బెంగల్లు కోదండరామరెడ్డిగారిని కోరుతూ, తీర్మానించారు.

సిమెంటువుత్పత్తి వ్యయాలు

మన రాష్ట్రంలోవున్న ఐదు సిమెంటు ఫ్యాక్టరీలలో వుత్పత్తి వ్యయాలు సంవత్సర సంవత్సరానికి పెరుగుతున్నట్లు ప్రభుత్వ లెక్కలను పరిశీలిస్తే తెలుస్తుంది. 1947-48 లో 2,89,979 టన్నులు వుత్పత్తయితే 1949 50 లో 4,70,864 టన్నులు తయారైంది. 1947-48 లో 2,78,018 టన్నులు ఖర్చయితే, 1949-50 లో 3,93,017

కావలి డి॥ ము॥ కోర్టులో

E. P. 32 of 50 O. S. 37 of 49

షేక మహబూబ్ సాహెబుకసైరా —వాదులు
షేక కరీమ్ బీబిసాహెబాకసైరా —ప్రతివాదులు.

నోటీసు:- ప్రతివాదుల తా॥ యీక్రింది షెడ్యూలు దాఖలాస్థిరాస్థి పై కోర్టులో 19-2-1951 తేదీ యేలం వేయబడును.

షెడ్యూలు:- కోవూరు తా॥ గోనుపల్లి గ్రామములో: నెల్లూరు సబ్‌కోర్టు ఒ.ఎస్. నెం 19/1943 కు ఫైనల్ డిక్రీప్రకారం ప్రతివాదుల భాగముకు రాబడి ప్రతివాదుల స్వాధీనానుభవములోవుండే స్థిరాస్థి వివరం:- (1) నెం 369 కు పట్టా కోవురూ గాణి సర్వే నెం 618 కు, యక 5-84 ట్లలో ప్రతివాదుల తా॥ యక 1-66½ ట్లకు హద్దులు:- [తూ] యీ నెంబరులో వాదులభాగముకు రాబడిన భూమికిన్ని, యీ భూమికిన్ని మధ్యవేయబడిన వుమ్మడి హద్దుగనిమె [ద] సర్వే నెం 649 కు మాగాణిభూమి [ప] సర్వే నెం 655 కు మాగాణిభూమి [ఉ] సర్వే నెం 647 కు మాగాణిభూమి. ఈహద్దులలోని సదరు యక 1-66½ ట్లు శిస్తు కు 6 3-9 లు. సర్కారుపాటకు 1200/- లు. (2) నెం 272 కు పట్టా కోవురూ గాణి సర్వే నెం 577 కు యక 6-88 ట్లలో ప్రతివాదుల తా॥ వుత్తరపుదిక్కు యక 2-63 ట్లకు హద్దులు:- [తూ] యీ నెంబరులోని కొరవభూమికిన్ని, ఈ ప్రతివాదులభాగముకురాబడిన భూమికిన్ని మధ్యవున్న వుమ్మడి హద్దుగనిమె [ద] సర్వే నెం 622 కు మాగాణిభూమి [ప] పంటకాల్వ [ఉ] వాదుల తాలూకుమాగాణిభూమి. యీ హద్దులలోని సదరు యక 2-63 ట్లు శిస్తు కు 12-0-0 లు. సర్కారుపాట కు 2200-0-0 లు.

—శింగంపల్లి రామమూర్తి,
వాదులఅడ్వొకేటు.

స్థాపితము 1920

కుష్ఠు - బొల్లి

సుఖరోగాది చికిత్సానిపుణులు

కేటలాగు - ఉచితము

రెడ్డి & కో., (రిజిష్టర్డు)

గోపాలపురం—తూర్పు గోదావరిజిల్లా,

(వయా) తణుకు.

*** * సంక్రాంతిపండుగకు**

ప్రత్యేక బహుమానాలకు * *

తగిన మేటిరకములు

నిజాం అటాచింగ్ బార్డరుచీరెలు — జాకెటు అటాచింగ్ బార్డర్ చీరెలు — బెంగుళూరు — బెనారస్ — కొళ్లేగాల్

మైసూరు సిల్కుచీరెలు

ఇంకా అన్నిరకములు క్రొత్తవిగా వచ్చియున్నవి

చూడండి

భారతీమార్టు లిమిటెడ్,

ట్రంకురోడ్డు ... నెల్లూరు.

— హెడ్డాఫీసు —

నెం 109 కు, దేవరాజు మొదలి స్ట్రీటు — పి. టి. మద్రాసు.

నూతన సంవత్సరమున

ఖాతాదారులకు — మిత్రులకు
మా హృదయ పూర్వక అభివందనములు.

★ ★ ★

సుప్రసిద్ధమైన

★ డాల్మియాసిమెంటు ★

స్వంత వుపయోగమునకు మనిషికి 20 బస్తాల చొప్పున పర్మిట్టులేకనే
కావలసినన్ని బస్తాలు యివ్వబడును.
రసాయనిక యెరువులుకూడా చౌకధరలకు దొరకును.

: స్టాకిస్టులు :

చుండూరు రమణయ్యా శ్రేష్ఠి,
హెడ్డాఫీసు: నవాబుపేట—నెల్లూరు.

షరా: కొనుకవోటు:- నవాబుపేట మామిల్లువద్ద, బోనులో యిచ్చుటకైనను టన్ను 1-కి చవుక బాడుగతో చేర్చెదము.

భోగిపండుగకు ★ ★ ★

మావద్ద

ఆడపడచుల అలంకారములు — అల్లుండ్ర ఆమోదములు.
వివిధ వింతల వస్త్రములు సులభ లభ్యములు

పుల్ఓవర్లు - శాలువలు - మఫ్లర్లు - ట్వీడ్ ప్లాసులు
వగైరా చలికాలపు దుస్తులన్నియు సరసముగదొరకును

మరియు

శుభ కార్యములకు : వెంకటగిరి—కోయంబత్తూరు—కొళ్లేగాలు పట్టుచీరలు
జరిగ చేటుచీరలు — పావడలు — అమెరికన్ వాయిల్సు — యింగ్లీషుచీరలు,
జార్జెటుసిల్కులు — రంగూన్ వాయిల్సు — యింగ్లీషు లినన్ వగైరాలు—

యింకా

మిల్లువాయిల్సు — మల్లులు — షర్టింగులు — కోటింగులు — మిల్లుచీరలు — ధోవతులు.

బిన్నీకంపెని కోటింగులుగూడా మావద్ద లభించును

★

రాయవరపు శంకరయ్యా అండ్ సన్సు,
స్వదేశీ స్టోర్సు,
ట్రంకురోడ్డు — నెల్లూరు.

★ వరహాలపంట అంటే ★



చెట్లున వరహాలు కాస్తవనికాదు. మంచి యెరువులువేసి సక్రమంగా సేద్యంచేస్తే వరహాలు ఆదాయము వచ్చే ఫలితము వస్తుంది. అటువంటి ఫలితాలకు అత్యవసరమైన ఎముకలపొడిని మీకు కావలసినంత యివ్వగలము.

మిరప—గజనిమ్మ కెందవ కాయకు మంచి సత్తువ.

వెల 224 పౌ॥ బస్తా (నేలటూర్పు, గోదాములో చేరి) రు 26—6—6 లు.

[కొడవలూరులో మా మిల్లువద్ద]

ఆంధ్ర బోన్ మీల్ ఫర్టిలైజర్ కంపెనీ,
కొడవలూరు (R. S.) — నెల్లూరు.



దర్శి ఆహారకమిటి

గత 17 తేది కందుకూరు డిప్యూటీ కలెక్టరు అధ్యక్షతన, తాలూకా ఆహారకమిటీ సమావేశం జరిగింది. కమిటీసభ్యుడు రావిపాటి మహానంద వర్షాభావంవల్ల పంటలు పూర్తిగాపోయినవిగాన తాలూకాను కరువుప్రాంతంగా ప్రకటించవలసిన అవసర మున్నదనియూ, మేజరు యిర్రిగేషన్ స్కీములకు చిలకలేరు, గోర్నపువాగు, ముసి నదులకు ఆనకట్టలుకట్టి నీటిసౌకర్యం కలుగజేయవలసిందిగానున్నూ, అదనంగా యిద్దరు సూపర్వయిజర్లను నియమించవలసిందనిన్నీ, తాలూకాలోని ముఖ్యగ్రామాలలో ఆహారడిపోలు ఏర్పరచి బియ్యము, యితరధాన్యాలు విరివిగా సప్లయి చేయించాలనియు తెల్పిరి. సభలో తాలూకాకు బియ్యంకోటా 60 టన్నులు చేయాలని తీర్మానించిరి. —ఓ. వి.

లేగుంటపాడు 'బొబ్బిలి'

ఈమధ్య మాగ్రామంలో 'బొబ్బిలి' ప్రదర్శించారు. నరసారాయుల పాత్రధారి ఆటు పీకుడుగా గాకుండా, యిటు హాస్యగాడుగా గాక వుండినాడు. మల్లమాంబ పాత్రధారిణి కంటి కందకపోయినా, గానముమాత్రం చెవులకు విందు పెట్టింది. పాపారాయుడు: హైదరుజంగు, రంగారాయుడు గార్లు తమ తమ పాత్రలను సమర్థనీయంగానే నిర్వహించారు. ఎటులు క్రొత్తవారయినా మొత్తంమీద నాటకాన్ని రసవంతంగానే నడిపారనవచ్చు. ఈ యువకులు మున్ముందు మంచికృషి చేసిన చాలరాణించగలరు. —రసపిపాసి.

వాకాడుకు జాబులు

వాకాడుపోస్టు నాయుడుపేట సబ్ ఆఫీసు క్రిందకుమార్చారు. (వయా) గూడూరుఅని వ్రాస్తే ఆలస్యమౌతుంది. (వయా) నాయుడుపేట అని వ్రాయవలెను. —కె. శ్రీనివాసాచార్యులు.

కోవూరు వైశ్యసంఘం

గత 24 తేది పరమాట సుబ్రహ్మణ్యంశెట్టి గారి అధ్యక్షతన తాలూకా వైశ్యమహాసభ జరిగింది. నెల్లూరుజిల్లా వైశ్యాభ్యుదయసంఘమునకు అనుబంధంగా తాలూకాసంఘం ఏర్పరుపబడెను. ఈసంఘమునకు డి. చెంచురామయ్య బి. ఏ., గారిని అధ్యక్షులుగ — కొప్పర్తి లక్ష్మయ్యశెట్టిగారిని కార్యదర్శిగా, 19 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకొనిరి. —సి. వి.

చిననెల్లూరు

కాపుడు సారాకంపు, బెల్లం చీకటిధర, కిరోసిన్, అగ్గిపెట్టెల బ్లాక్ మార్కెటు జోరుగా వుందని, వచ్చిన పోలీసుఅధికార్లు నడివీధిలో నిలబడి వూరిలోనికివచ్చిన శ్రీ తిక్కవర్తుల భోగట్టా చెప్పమని నిలదీసిఅడిగితే అంతసులభంగా, తెలివితక్కువగా బయటపెట్టే వెర్రివెంగళప్ప లెవరైనా వుంటారా, దానికి సంబంధించినవారిని రహస్యంగా విచారిస్తేతప్ప అంటాడు ఒకవిలేకరి.

అవును బ్రదర్! వాళ్లుసరే పోలీసు లోటు వస్తుందని తెలియగలేదుకో, ప్రజాశ్రేయోభిలాషులైనా, వారిదస్తరమపోయి, యిది కాదంటే పద్ధతి అని వారిచెవిలోపూరి, విశేషాలంటే విచారించలేకపోయావా! —సి. వి.

రామగాంధీ పురం

గత 26 తేది రైతుకాంగ్రెస్ అధ్వర్యాన సీతారామయ్యగారి అధ్యక్షతన గ్రామప్రజలు సమావేశమై సర్దార్ పటేల్ అకాలమరణానికి సానుభూతి ప్రకటించారు. వెంకటస్వామి, నరసింహంగార్లు సర్దార్ సేవలను వివరించిరి. రైతులు సర్దార్ జీవిత ఆదర్శంగా నడుచుకోవలసినదిగా ప్రబోధించిరి. పాఠశాల బాలురు జాతీయగీతములను పాడిరి.

నాయుడుపేట

రిలీఫ్ సాపు డీలరు రంగయ్య చక్కెర, బియ్యం రేషన్లు చక్కగా పంచడంలేదని జాబ్బలిస్టు కార్డుదారులు కొందరు సబ్ కలెక్టరుకు పెట్టిన పిటీషన్ నకలును మాకుపంపారు, ప్రభుత్వమిచ్చే అరకొర్ర సౌకర్యాన్నికూడా ప్రజల కందనీకుండాచేసే వారెవరైనా తగినచర్య జరపడం న్యాయంగా వుంటుంది.

కావలి

కావలి పండిత పరిషదుపసంఘ వార్షిక సమావేశం గత 17 తేది భరణికోట వెంకటసుబ్బయ్య గారి అధ్యక్షతన జరిగింది. హైస్కూళ్లలోని జూనియర్ పండితులకు 60 - 4. 120 స్కేలు యివ్వవలసినదనియూ, ట్రెయినింగ్ అయినవారికే సీనియర్ పండితులుగా నియమించుచూ 75 - 5 - 145 స్కేలు యివ్వవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. క్రొత్త సంవత్సరమునకు శ్రీ పి. వి. సుబ్రహ్మణ్యశర్మగారి అధ్యక్షులుగ, కె. సుందరరామశర్మ యల్. వరకు రామయ్యగారలను కార్యదర్శులుగ ఎన్నుకొనిరి. —సి. వి.

దుగరాజపట్నం

గత 30 తేది సూదూరు తాసిల్దారు శ్రీ కోటయ్యచారిగారి అధ్వర్యమున మహావైభవంగా జరిగింది. విరూపాక్షస్వామి ఆలయప్రవేశం, కాస్మాపాలిటన్ డిన్నరు, ఆటల పోటీలు జరిగినవి. రెవిన్యూ యిన్స్పెక్టరు వెంకట్రామయ్య, మునిసిఫ్ వెంకటరత్నం ప్రభృతులు హరిజనులు, సవర్ణులు కలిసిమెలిసి పోవలసిన అవసరాన్నిగూర్చి ముచ్చటించిరి. సభకు 500 మంది హరిజనులు హాజరైరి. —సి. వి.

ఉపసంఘ నివేదిక

[5 వ పేజీ తరువాయి]

లక్ష్మమ్మగారు పాత రికార్డులన్నీ చూచి పాత బకాయీల రు 32-4-0 వప్పగించిరి. కడపలో శ్రీమతి సరస్వతమ్మ గారు రు 17-0-0 పాతబకాయీలను వప్పగించిరి. కాకినాడ రాష్ట్ర మహిళా సమావేశపు జమా ఖర్చులను శ్రీమతి సాహాయమ్మ గారు వప్పగించలేదు.

1947 - 50 వరకు రాష్ట్రశాఖయొక్క జమా ఖర్చులను కోశాధికారిణియగు రత్నమాంబగారును వప్పగించిరి. విజయవాడ పట్టణ మహిళా సంఘ కోశాధికారిణి శ్రీమతి భ్రమరాంబగారు, అధ్యక్షురాలు శ్రీమతి సీతారామమ్మగారు, వారి శాఖ జమాఖర్చులను ఒప్పగించిరి. పట్టణ శాఖ నిర్వాహక సంఘం, రత్నమాంబగారు, విద్యమ్మగారు, మనోరమగారు ఒప్పగించిన జమా ఖర్చుల పట్టీని ఆమోదించిందని ఒక లేఖను పంపిరి.

జమాఖర్చుల పట్టీలు మార్చి కార్యవర్గ సభ్యురాండ్రి చేర్చి ఇందు పొందుపరుపబడ్డాయి.

ఈ ఉప సంఘం ఆంధ్రశాఖ కార్యభారాన్ని పూర్తిగా నిర్వహింపలేకపోవటంవల్ల శ్రీమతి కడప రామసుబ్బమ్మగారిని స్థాయి సంఘ సభ్యురాలుగా ఎన్నుకోవడమైనది. రాయలసీమలో పర్యటనకు వీరు ఎంగీయు సహకరించిరి.

ఈ ఉపసంఘ కార్యనిర్వహణలో తోడ్పడ్డ సోదరీమణులందరకు మా కృతజ్ఞత.

★ లోకాలోకనం ★

[1 వ పేజీ కొరవ]

చేసింది? అని సమీక్షించిచూస్తే - అటు పశ్చిమ యూరప్‌లోనైతేనే ఇటు ఆగ్నేయ ఆసియాలో కూడా అమెరికా యుద్ధసన్నాహాలనే తలపెట్టి హుటాహుటీగా వాటిని పూర్తిచేయ తాపత్రయ పడుతున్నదని తేలిపోతుంది.

చైనాలో ప్రభుత్వమైనాన్ని తెచ్చిపెట్టుకోవ డమేగాక, ఆ చైనాచుట్టూ ఒకరక్షణవలయాన్ని అమెరికా నిర్మిస్తున్నది-ఆసియాఖండపు ఈశాన్య దిశలోవున్న బేరింగ్ జలసంధి మొదలు దక్షిణాన న్యూగినీదీవివరకు ఈ రక్షణప్రాకారం ఏర్పడి వున్నది.

బేరింగ్ సముద్రంలో అలాస్కానుండి అమెరికన్ నౌకా, విమానవిన్యాసాలు ఎప్పుడూ జరుగు తూనే వుంటాయి. పోతే ఆసియాలోని కామచ్ కాట్కాకు దక్షిణానగల 'సాఖాలిన్' ద్వీప కల్పం దరిలో అమెరికన్ నౌకాపీఠం నెలకొన్నట్లు ఇటీవల కొన్ని వార్తలు వినవచ్చాయి. ఈ సాఖాలిన్ ద్వీపకల్పంకూడా కొరియావలె రెండుభాగాలుగా విభజింపబడి ఉత్తరభాగం రష్యాకు, దక్షిణ భాగం జపాన్‌కు దఖలుపడి దశాబ్దములుగా వారి ఏలుబడిలోనే వుంటున్నది. కాని, రెండో ప్రపంచ యుద్ధావసానదశలో జపాన్‌కు చెందిన దక్షిణ సాఖాలిన్ భాగాన్ని రష్యాఆక్రమించింది. రష్యా ఆక్రమించిన ఆభాగాన్ని తిరిగి జపాన్‌కు అప్పగింపచేయాలనే సూచనచేసి, దానిని జపాన్ తరపున జపాన్‌పై ఆక్రమణాధికారంగల అమెరికా ఆక్రమించుకోవాలని-అప్పుడే కొన్ని అమెరికన్ పత్రికలు ప్రచారాన్ని ఆరంభించాయి. ఆ ప్రచారాన్ని ఇటు సాఖాలిన్ దీవి దాపున అమెరికన్ నావికాపీఠాన్ని - రెంటిని సమన్వయించు కొంటుకొంటే జపాన్‌కు ఉత్తరాన ఇక ఎప్పుడో ఒకప్పుడు యుద్ధం బ్రద్దలవుతుందా? అనిపించక మానదు.

కాని సాఖాలిన్‌కోసం యుద్ధం చేయవలసి రావడమంటే, రష్యాతో యుద్ధానికి దిగడమే గాని వేరుకాదు. కాగా, అమెరికా ఇట్టియుద్ధానికి అప్పుడే దొరకొంటుందా? అనేది అనుమానాస్పదం: వేచిచూడవలసిన విషయం.

ఫార్మోజాకుంపటి…

జపానును పీఠంగాచేసికొని అటు ఉత్తరాన ఇటు దక్షిణానకూడా సైనిక దుర్గాలను నిర్మిస్తున్నది అమెరికా.

నిజంగా ఫార్మోజాదీవి చైనాకు ఎదురొమ్ముపై కుంపటిలాగే పరిణమించింది అమెరికానుండి వెలువడే టైమ్ పత్రిక వ్రాసిన విశేషాలను చూచినట్లయితే, ఫార్మోజా ఈనాడు ఒకమిలిటరీ దుర్గంగా మారిపోయినట్లు కనపడుతుంది. నాడు మిత్రరాజ్యాలు రెండోరంగం కల్పించకుండా ఫ్రాన్సు తీరాన్ని ఏవిధంగా హిట్లరు మార్చివేశాడో, ఆవిధంగా ఫార్మోజా తీరాన్ని అంకనూ మా కార్థర్ మార్చివేసినాడా అనిపించక మానదు.

ఇంతకీ ఫార్మోజాను ఇంతటి భయంకరమైన సైనిక పీఠంగా మార్చివేయడానికి కారణం- "పసిఫిక్ రక్షణ" కోసమట! పసిఫిక్ రక్షణకు, అమెరికావారికిగల సంబంధమేమిటి? అని అనిపించడం సహజం - కాని, పసిఫిక్ రక్షణ అంటే అమెరికా భావం చాలావుంది. ఫిలిప్పయినులు, పసిఫిక్ ద్వీపాలు, ఇండో చైనా ఆస్ట్రేలియా - మొదలైన దేశాల రక్షణ అని అమెరికా పైకి ప్రకటించవచ్చు, కాని, ఇందులో కూడా అమెరికావారి ఇతర స్వార్థాలున్నాయి. ఫిలిప్పయినులు అమెరికావారి 'పాలిత - పోషిత' రాజ్యం; మిగిలిన దక్షిణ దేశాలూను, అంటే 'రక్షణ' శబ్దార్థం ఇచట ఆదేశాలను రక్షణ అని కాదు. అది అమెరికా వాణిజ్య రక్షణ అని మాత్రమే! ఇదీ 'పసిఫిక్ రక్షణ' అనేదానిలో అమెరికా భావం!!

ఫిలిప్పయిన్ పీఠం…

ఈభావంతోనే ఫిలిప్పయినులలో వేలకొలదీగల ద్వీప సంచయాన్ని సైనికంగా బందోబస్తుచేసింది. ఫిలిప్పయినులలో రైతు సంఘాలపేరుతో చెలామణి అవుతున్న కమ్యూనిస్టు సంఘాలనన్నటిని అమెరికా అణచిపెట్టేసింది.

ఇదేవిధంగా పసిఫిక్ మహా సముద్రంలోగల దీవులవన్నిటినీ అమెరికా మిలిటరీ కేంద్రాలుగా మార్చుకొన్నది-

పోతే - ఇండో చైనా విషయం ఈనాడు క్రొత్తగా చెప్పుకోనక్కరలేదు. అచట ఫ్రాన్సు పేరుతో - అమెరికా బాలను, బాంబులే పరిపాలన సాగిస్తున్నవి - డచ్ న్యూగినీలో అమెరికా ఆర్థిక ప్రాబల్యం గత యుద్ధకాలంలోనే వేళ్లు పాతుకుపోయిందికదా!

ఈవిధంగా బేరింగ్ జలసంధి మొదలు న్యూగినీ వరకుగల రక్షణవలయాన్ని నిర్మించి అమెరికా మరొక మహాయుద్ధానికి సన్నద్ధమవడమేగాక- తన యుద్ధోద్యమంతా 'పరార్థమే' కాని, 'స్వార్థం' కాదని నిరూపించడానికి కొందరు వ్యక్తులనుకూడా తెరనెత్తింది-

తోలుబొమ్మలు

ఈగా తెరనెత్తబడిన చరిత్రకాయ చక్రవర్తులు అన్ని దేశాలలోనూ అవతరించారు.

చైనాలో ఛియాంగ్-కై-షేక్, ఇండో చైనాలో బావోదాయ్ - ఛియాంగ్‌కు పీఠం ఫార్మోజా, బావోదాయ్‌కి పీఠం కాంబోడియా!

అయితే, ఈ తోలుబొమ్మలతో అమెరికా ఆడిస్తున్న ఆట రక్తికడుతుందా? ఆటలో సమ భావం, పాటలో పొందిక వున్నాయా? అని చూస్తే అంతా 'వెటవెగా' కనపడకమానదు. ఇందుకు కొంత సమీక్ష అవసరం.

చైనాలో ఛియాంగ్ పలుకుబడి శూన్యం. అతడి ప్రగల్భాలు కేవలం అడవిలోని గాలికేకలే అయిపోతున్నవి. అతని వెంటవచ్చే ప్రజాసమూహముకూడా అంతంతమాత్రమే!

ఇండోచైనాలోకూడా బావోదాయ్ పలుకుబడి కేవలం నామమాత్రమైనదే! ఫ్రెంచిసైన్యాల రక్షణ, అమెరికా ఆయుధాలవాంగు లేకపోతే, బావోదాయ్ ఒక్కక్షణంకూడా అచటనిలువలేడు.

ఈ ఇద్దరువ్యక్తులు అమెరికాకు పరాయివారే. కాని, స్వకీయమనుకున్న ఫిలిప్పయినులలోనో! కార్లస్ రాములో ఏవాడో చెప్పాడు - ఆసియా దేశాల ఫెడరేషన్ ఏర్పడకపోతే, పాశ్చాత్య దేశాల ప్రాబల్యంతగ్గదని.

ఇదేవిధంగా ప్రతిదేశంలోనూ ప్రజలకు దూరమైన ప్రభువులను చేరదీసి అమెరికా ప్రజలలో హేతుభావాన్ని పెంచుకుంటున్నది అయినా, ఆర్థికంగా చిక్కిచిక్కిన ఈదేశాలన్నీ అమెరికా ఆర్థిక అవసరాలకు, బలాలకులొంగి, తలలూపుతున్నవి-అంటే, వాపుచూచి అమెరికా బలమనుకొంటున్నది-ఈబలాన్ని చూచి అమెరికా ఆసియాలోకూడా బలపడ నుద్దేశిస్తున్నది ఈ ఉద్దేశం నెరవేరాలంటే, యుద్ధము, ఆ యుద్ధంలో విజయము, ప్రాప్తించినగాని తీరుపడదు అందుకే అమెరికాయుద్ధ ఆర్భాటాలు కృషిచేసి, ప్రపంచాన్ని మరో మహాసంగ్రామస్థలానికి తోస్తున్నది

ఇక ఈయేడు….

1950 లో ప్రారంభమైన ఈ సమరం, 1951 లో విజృంభించి, ప్రపంచవ్యాప్తమై, మూడో ప్రపంచయుద్ధంగా పరిణమిస్తుందా?

ఇదీ కాలగర్భంలో ఇమిడివున్న కాలపత్యం! ఇంతకీ 1951 సంవత్సరంమొఖాన ఏమివ్రాసి వున్నదో!!

రైతుల సమావేశం

(3-వ పేజీ కొరవ)

వులు, కోర్టులద్వారా అయిదుసంవత్సరముల ప్రణాళికక్రింద వున్న వాటిని యీ సంవత్సరమే, తక్షణం ప్రారంభించి, కూలీలకు పనులుకల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతూ మొకటితీర్మానం చేయబడింది.

మెట్టతాలూకా పరిస్థితులను స్వయంగాచూచి ప్రభుత్వానికి నివేదించుటకు జిల్లాలోని అందరు శాసనసభ్యులు (పార్లమెంటు సభ్యులతోసహా) జిల్లా కాంగ్రెస్, జిల్లా జమీన్ రైతు సంఘప్రతినిధి, జిల్లా రైతుకాంగ్రెసుసంఘ అధ్యక్షుడు, బొమ్మా శేషురెడ్డిగార్లను వుపసంఘముగా ఎన్నుకొన్నారు. ఈ కమిటీ కన్వీనరుగా శేషురెడ్డిగారిని నిర్ణయించారు.

ఈ సమావేశంగావించిన మూడవ తీర్మానంలో నెల్లూరుజిల్లాలో ప్రభుత్వం స్వాధీనపెట్టుకొన్న ఎస్టేటు గ్రామాదులలో గత 4, 5 సంవత్సరాలుగా వర్షాభావంవలన పంటలులేక పైర్లు ఎండిపోయి నానాబాధలు పడుతున్నారు. మరిన్ని యీ సంవత్సరం పూర్తిగా క్షామపరిస్థితులు ఏర్పడినవి గావున ఎస్టేటు గ్రామాలలోని శిస్తు బకాయీలనంతా తక్షణం నిల్వుదల చేయించవలసిందిగానూ, ధాన్యపు శిస్తులుకూడా వెంటనే వసూళ్లు నిల్వుదల చేయించవలసిందిగానూ, యావత్తు ఎస్టేటు గ్రామాలలోని బకాయి బాకీలను ఋణచట్టం క్రింద కొట్టివేయుటకు సవరణ తీసుకరావలసిందని, ఎస్టేటులోని అడవులను మామూలు ఫారెస్టు ఆక్టుక్రింద చేర్చకుండా, ఆయా గ్రామాల ఆచారాలప్రకారము హక్కులకు భంగంలేకుండా చేయవలసిందిగానూ, వెంకటగిరి ఎస్టేటువారు హైకోర్టులో స్టే ఆర్డరు తెచ్చి అడవులనంతా కొట్టివేస్తున్నారుగాన, దీనివల్ల ఎస్టేట్‌కు, ప్రజలకు నష్టం ఏర్పడుతుందిగాన తక్షణం అడవుల చెరచకుండా ఆర్డినెన్సుద్వారా సైతా అపుడల చేయించవలసిందిగా గవర్నమెంటును కోరెను.

ఈ సమావేశంలో నియమింపబడ్డ కమిటీ, 7-1-51 తేదీ నెల్లూరులో సమావేశం కాగలదని తెలుస్తున్నది. —మా. ప్ర. వి.

చిత్తూరు అడిషనల్ సబ్ కోర్టులో

O. S. No. 97 of 50

ఎన్నం వెంకటకృష్ణమశెట్టి —వాది.

శ్రీ శేషాచలపతిరాజువింగారద్వారా —వాదులు

శ్రీమతి అలిమేలు మంగమ్మగారు, గుర్రంగ్రామం, గుడివాడ తా॥ క్రిష్ణాజిల్లా వి.వ ప్రతివాది.

పైకినివాది ప్రతివాదునొద్దనుండి రు 7008-10-0 రాబట్టుకొనుటకై దావా తెచ్చియున్నాడు. 22-1-51 తేది మాకు కోర్టులో హాజరు కావలయునని ఇందుమూలముగా తెలియజేయడమైనది. లేనియెడల మీ పైని Ex parte Decree పొందబడును.

— సుబ్బరామయ్య—అడ్వకేటు.

The Nellore
TUTORIAL COLLEGE
DIPAK BUILDING
84, Subedarpet, Nellore.

"The College has made a good beginning. I wish it every success" so says Sri M. Ananthsayanam Iyengar, Deputy Speaker The Indian Parliament, Delhi. Best Staff for every subject, Individual attention, moderate fees, classes in full swing, Admissions to be closed shortly Special concession to Public servants. For full particulars apply to.

Nellore 2-1-51 } A. S. Subrahmanyam, Managing Director.

జమీన్ రైతు

సంవత్సరం చందా	10—0—0
అర్థ సం॥ర చందా	5—0—0



సంక్రాంతికి ★ మీ తృప్తే - మా ఆనందం!

—రాండి—

స్త్రీలకు * పురుషులకు

పండుగల నిమిత్తం అన్నిరకాలలోను మేము స్వయంగా వెళ్ళి మంచిమంచి రకాలు ఏరి తెచ్చినాము.

ముందువచ్చినవారికి మంచిరకము లభింపగలవు

లక్ష్మీస్టోర్సు * చిన్న బజారు, నెల్లూరు

నెల్లూరు జిల్లాలో క్షామం

(3 వ పేజీ కొరవ)

రాపూరు తా॥

రాపూరు చెరువుక్రింద వెయ్యిఎకరాలకుగా నాలుగు వందలుమాత్రం సాగయింది. ఇందులో 200 ఎకరాలు ఆలస్యంగా వేసినందున పాలిక పంటకూడా వుండదు. మిగతా రెండువందలలో గడ్డివరి చల్లారుగానీ. ఒక్కవర్షమైనా లేనికే పండదు. జొన్న వేశారుగానీ, దాని భవిష్యత్తు వర్షం పైననే ఆధారపడివుంది. రాపూరు ఫిర్కాలో అన్నిచెరువులక్రింద పండదు. జొన్నచాలకొద్దిగ సాగుబడి అయిందిగానీ, అదికూడా పండుతుం దనే ఆశలేదు,

తాలూకాలో వద్దిపూడి, గిద్దలూరు. తోడేరు, మదుపూరు, గ్రామాలు మాత్రం పండు తవి. —గంగిశెట్టి వెంకటరత్నం.

*** *** ***

రుద్రమ్మలపూరు ప్రాంతాలలో జొన్నవేశారు గానీ. వుండేనీరు చాలదు.

—వేలూరు ఈశ్వరయ్యనాయుడు,

*** *** ***

చిత్తలూరు, దాచూరు ఫిర్కాలు

వర్షంలేకుంటే జొన్నఎనిమిదవ భాగంగూడా పండదు. ఏటూరు,అల్లూరి గ్రామాలలో వరి పండుతుంది. చిత్తలూరు, వావిలేరు, కొల్లపనాయుడుపల్లె, దాచూరు, పెరమగొండ, కేసనేనిపల్లె, చీపినాపి,పెనుబర్తి, గోనుపల్లె, గుండవోలు రామకూరు, వగైరా గ్రామాలలో పూర్తిగా పోయింది.

ఎర్రబోట్లపల్లెలో రాగివేశివున్నారు. 15 రోజులలోగా వర్షం లేకుంటే ఎండిపోతుంది.

మిరప, పొగాకు యిప్పుడు వేస్తారు. బావుల లోని నీరు ఎంతవరకు చాలుతుందో చెప్పలేము.

—కోవూరు యానాదినాయుడు

*** *** ***

గూడూరు తా॥

బాలిరెడ్డిపాళెం ప్రాంతం:- నాలుగు సంవత్సరాలనుండి పంటలులేవు. ఈ సంవత్సరంగూడా కొంతమాత్రమే సాగయింది.తూపిలి చెరువుక్రింద 8 వేల ఎకరాలకుగా 200 ఎకరాలుమాత్రం సాగై వుంటుంది. గంగనపాళెం, కొత్తపాళెం, పాలేటిపాళెం, నాగర్రు, వాలమేడు, పాముంజి, పుచ్చలపల్లి, కొండూరు, నామకాడు. పోర్లకండ్రిగ, చెన్నపుగారిమిట్ట, జువ్వినట్టు - యీ గ్రామాలలో పూర్తిగాపండదు. కొన్ని గ్రామాలలో అసలు సాగేకాలేదు. పైర్లు పెట్టినచోట తెగుళ్ల వల్ల పూర్తిగా నష్టమైంది. పండే గ్రామాలలో ఎక్కువగా పండితే ఎకరానికి 5 తూముల పంట కూడా వుండదు.

—దువ్వూరు సుబ్బరామరెడ్డి

*** *** ***

వెంకటగిరి తా॥

వెంకటగిరి రైల్వే లైనుకు తూర్పున కొన్ని గ్రామాలు కాదుపేరుగా పండుతవి. పడమర పల్లెలు చాలవరకు ఎండిపోయినవి. జొన్న, ఆరిక పూర్తిగాపోయింది. ఇప్పుడు వర్షంకురిస్తే కొద్దిగా పండవచ్చు. భీమవరం, పున్నేపల్లి, మేనకూరు చిగురుపాడు మొదలగు గ్రామాలు ఏటికాల్వ వుండిన్నీ, మరమ్మత్తులేపూర్తి అయికూడా, జమీన్ దారు పాడుదల కాల్వకు అడ్డుకట్టకట్టిన కారణముగా, యీ గ్రామాలలోగూడా కొంత నష్టపోవచ్చు.

—గుమ్మళ్ళపూడి వెంకటసుబ్బానాయుడు

దర్శి తాలూకాలో కరువు

[3వ పేజి కొరవ]

కిష్టమనూల్లపాపి, మెట్ట,మాగాణికి పూర్తి కిమ్మత్ యిప్పించవలెను. ప్రస్తుతం యిన్వెస్టిగేషన్ లోవున్న చిలకలేరు ప్రాజెక్టు, కొన్నపు వాగుకు బొట్లపాలెం, తాళ్లూరు, తోట వెంగనపాలెంవద్ద కాల్వలు తీయుట.

గుండ్లకమ్మనదినుండి కొచ్చర్లకోట వాగుల చెర్వుకు కాల్వతీయుట.

ముసినదికి రామచంద్రపురంవద్ద ఆనకట్టకట్టి కాల్వద్వారా నీటిని సప్లయిచేయుట.

క్రొత్తగా గంగేశ్వరపురం, యర్రఓబనపల్లె మాధవరం, నాగంబొట్లపాలెం, విటలాపురం, శింగనపాలెం, ఈదర, కోసనాయులపాడు, సోమవరప్పాడు, శివరాంపురం గ్రామాలకు చెర్వుల నిర్మించుట.

రోడ్లపనులు

వెంకటచలం పల్లెనుండి చందలూరు, నోవ కొండమీదుగా కొచ్చర్లకోటకు రోడ్డు. శశిమల్లె నుండి బొద్దికూరపాడు, రాజంపల్లి బండికొలిగండ్ల మీదుగా చిలుకూరుకు రోడ్డు. తూర్పు గంగవరంనుండి తాళ్లూరు, పోలవరంమీదుగా మారెళ్లవరకు, మారెళ్లనుండి పూరిమెట్ల, ఈదరమీదుగా వినుకొండకు.

ఆవులమందనుండి త్రిపురాంతకంవరకు, కోసనాయులపాడునుండి లక్కవరం మీదుగా బొద్దికూరపాడుకు.

పొతకమూరునుండి పసుపుగల్లువరకు రోడ్డు పనులంచేసిన ప్రజలకు కూలిదొరకి జీవించుదురు

కలెక్టరుగారు యిదంతావిని తాను కొన్ని గ్రామాలుచూచినాననియూ, కరువుపరిస్థితులు లేవనియూ, ఏమిచేయాలో ప్రభుత్వానికి తెలుసుననియూ, పూరికే పత్రికలలో ప్రకటించినందున వచ్చే ఫలితం సున్నఅనియూ, అంతా ఆలోచించి వీలున్నదంతా చేస్తాననియూ, ప్రతిచోటా పూజలు, భజనలుచేసిన వర్షాలు కురియుననియూ, చెప్పిరి. ఎన్నో గ్రామాలనుండి రైతులు తమ చెర్వుల రిపేర్లవిషయం, ధాన్యంలోటు విషయం తెలుపుకొనుటకు వచ్చిరి. వారల అర్జీలుమాత్రం తీసుకొనిరి. యీ ప్రాంతాలన్నీ పూర్తిగా దెబ్బతిని పైర్లన్నీ మలమలమాడి, కూలికూడా దొరకక బీదలు చస్తూవుంటే, కరువులేదనియూ, కొందరు మాపాలకు గింజలున్నవని బాధ్యతగల జిల్లా అధికారియైన కలెక్టరుగారే జిల్లా ఆహారకమిటీలో చెప్పడం శోచనీయం. బ్లాకులో రూపాయకు 1½ శేరు కూడా గింజలు దొరకక యితరప్రాంతాలకు మా వాండ్లంతా పోతుంటే మీ రిలా మమ్ముల చిన్నచూపుచూడటం మా దురదృష్టం. యిప్పటికైనాప్రభుత్వం తక్షణం యింకో ఆఫీసరుద్వారా నైనా తనిఖీచేయించి, ప్రజల ఆదుకొనకోర్తాము.

—మహానంద

కొవ్వూరు డి॥ ము॥ కోర్టులో

O. S. No. 259 of 48

బొజ్జవరపు గంగరాజుగారు —వాది.

గారపాటి శేషారత్నం —ప్రతివాది.

వాదివరపు పెడ్యూలు:- పశ్చిమగోదావరిజిల్లా కొవ్వూరు తా॥ చాగల్లు గ్రామం తా॥ కవిలెలో పట్టా నెం 714 రు యి 6_72 ట్ల యినాంమెర్కభూమి. అందులో యిటుక and రాతినుయ్యి, నానావిధ ఫలవృక్షములుసహా పైకోర్టువారిఎదుట 23_1_1951 తేది పగలు 11 గం॥కు లగాయతు వేలంకాబడును. గనుక పాడుకొనదలచినవారు పాడుకొనవచ్చునని ఇందుమూలముగా ప్రకటన చేయడమైనది. వేలంవాయిదా 23_1_51 తేది.

—మల్లాది వెంకట్రామయ్య, వాదివకీలు, సా॥ కొవ్వూరు.

తెనాలి సబ్ కోర్టులో

S. C. 59 of 49 E. P. 187 of 49

కొండమరుగుల వీరారెడ్డి —వాది.

పెదపూడి దానియేలు —ప్రతివాది

వాదివరపు షెడ్యూలు దాఖలా:- గుంటూరు డి॥ పొన్నూరు సబ్ డి॥ యిప్పుడు రేపల్లె సబ్ డి॥ ఇలాకా మోదుకూరు గ్రామంలోని ప్రతివాది తాలూకు యీ డిక్రీకాక్రింద జప్తుఅయి వేలము కావలసిన ఆస్థివివరం: నె 964 రు పట్టా డిస్ట్రిక్టు నె 118/4 రు, రు 1_4_0 లు శిస్తుగల యి 0_33 సెంట్లు శేరిమెర్క పర్యారుకమ్మకు రు 490/- లు ప్రతివాదికి సంపూర్ణ హక్కుకలదు. ఆస్థి మీద ఎట్టి అన్యాక్రాంతములులేవు.

—వేలంవాయిదా 8_1_51 తేది.

—కాటంరాజు కృష్ణారావు- వాదిఅడ్వకేటు.

అందాన్ని ఆనందాన్ని రెంటినీ యివ్వగలరు



గుండాల వెంకటసుబ్బారెడ్డి & సన్సు

నగలవర్తకులు

చిన్నబజారు — నెల్లూరు

మీరు కోరే అన్నిరకముల వస్త్రములు

సంక్రాంతి పండుగకు

ధరలు సరసముగా దొరుకును.

శ్రీ మహాలక్ష్మీస్టోర్సు

వెంకటగిరి-చీరలషాపు

ట్రంకురోడ్డు * నెల్లూరు.

(మరియు)

శ్రీ వెంకటలక్ష్మీస్టోర్సు

చిన్నబజారు * నెల్లూరు

ఆంధ్ర దంత వైద్యశాల

3సి, జొన్నలగడ్డ వారివీధి

నెల్లూరు.

దంత చికిత్సకు

పండు కట్టుకొనుటకు

కె. మోహనరావును

కలుసుకొనుడు

గనోక్విక్

అన్నిసెగలకు గంటలలోగుణము

ఆత్రేయ ఫార్మసీ రాజమండ్రి.

సోషల్ లాడ్జి — నెల్లూరు

(విజాయత సినిమా ఎదుట)

భోజన శాల

ఆదరాభిమానాలతో ఆహ్వానిస్తున్నాం.

ఒక పర్యాయం దయచేయండి.

విధేయుడు,

యస్. వి. రెడ్డి.

మాడల్ లాడ్జి - మద్రాసు

బ్రాహ్మణ భోజనం – గదులు – వేడినీళ్ళు అన్ని సదుపాయాలేగాదు – ప్రత్యేక ఆదరాభిమానాలతో ఆహ్వానిస్తున్నాం. ఒకమాటు దయచేయండి.

విధేయుడు:

తన్నీరు నరసింహులుశెట్టి.

వీటా * అశోక

స్త్రీలపాలిటి వరప్రసాదిని

శ్వేతకుష్టప్రదరము—ఋతుశూలలు—ఋతుబద్ధము—నడుమునొప్పి—నిద్రలేకుండుట బలహీనము మొదలగు గర్భకోశ వ్యాధుల పోగొట్టి టానిక్కుగా పనిచేయును—

వెల సీసా రు 2—8—0 లు.

సి ఆర్. గోపాల్‌బ్రదర్సు — ట్రంకురోడ్డు — నెల్లూరు.

కాకర్ల కామాక్షయ్యగారి పక్షవాతనివారణడిపో

మా "భువనేశ్వరిగుళికలు" (రిజిష్టర్డు) పక్షవాతం, దద్రివాతం, చచ్చు, తిమ్మెర్లను శ్రీఘ్రంగా గ్యారంటీగ కుదుర్చును. మా ఫోటో ట్రేడ్‌మార్కుగల ఔషధమువాత్రమే వాడుడు. వ్యాధి వివరము తెలుపుడు - యింతకుమించినది ప్రపంచములో లేదు—

8 రోజులకు ఔషధము రు 7-0-0 లు ★ ప్యాకింగ్‌పోస్టేజి వేరు.

"ఆయుర్వేదకేసరి" - "వైద్యవిశారద" "కవిరాజ్" కాకర్ల వెంకటప్పయ్య.

పక్షవాతస్పెషలిస్టు (రిజిష్టర్డు) ఆయుర్వేద ప్రా. నవరు - 222, కాకర్లవారివీధి- నెల్లూరు

కుష్ఠు బొల్లి

వగైరా మేహ మర్మరు–సెగ–సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స.

ప్యాటలాగు ఉచితం.

జి. వి. రెడ్డి & కో.,

"ధన్వంతరీ నిలయం"

గోపాలపురం :: తూర్పుగోదావరి.

కీర్తిశేషాణాం కొండూరు రంగయ్య శాస్త్రిణాం అను శోచన పత్రికా

[డాక్టర్ రామకృష్ణమూర్తిగారి పితృమూర్తి శ్రీ కొండూరు రంగయ్యశాస్త్రి గారి మరణాన్ని పురస్కరించుకొని వి. ఆర్. కాలేజి సంస్కృత పండితులు శ్రీ హరిహరశాస్త్రిగారు రచించిన శ్లోకములు]

న చిరాద్రమణమహర్షి స్సహిభగవాన్ బ్రహ్మభూయమాపేదే
అరవింద ఘోషయోగీసచ వేదార్థ ప్రకాశ నిష్ణాతః॥
విస్మృతిః ఖల్వద్యోయం యదార్థనామా ప్రభుర్భవతి
విస్మృతిం గమయన్నాస్తి శక్యం రంగయ్యశాస్త్రిణం చేమమ్॥
అథవా ప్రకృతిర్మరణం వికృతిర్జన్మేతి కీర్త్యతేఽభిజ్ఞైః
తత్ కాల ధర్మమాప్తం ప్రత్యాప్తస్యాపి శోచనం వ్యర్థమ్॥
ద్రావిడ వంశస్యాత్రిహి పుదూరభిఖ్యస్య తిలకః సన్
కావలి నగరే సుచిరం వాగా శివస్య పదమృచ్ఛన్॥
కొండూరువంశ ముక్తా ఫలాయితో హేతువిత్ ప్రవరః
వేదే శాస్త్రేచ పరాం భక్తిం శ్రద్ధాంచ దధ దాస్తమ్॥
శ్రీ శ్రీనివాస మూర్త్యాహ్వయ విదగ్ర్యస్య, తద్వానః
శ్రీరామకృష్ణమూర్తే ర్భిషగ్వస్యాపి ఖ్యాతిరస్తాతః॥
శ్వశురో వేంకటనారాయణ వర్యస్యాపి హేతువిదః
పండితసేవ వ్యధత్ పాండిత్యం చైష సైకలిథమ్॥
విస్తృతా కార్తిక బహుళ త్రయోదశీయుక్తిథా గురోర్వారే
సవితరి వృశ్చిక గామిని నక్షత్రే వాయుదైవత్యే
ప్రహరాః సుగ్నహితాఖ్యః శ్రీమాన్ రంగయ్య శాస్త్రీరరః
త్యక్త్వా ఘోరం దేహం దివ్యంస్థానం సమాపదే॥
జన్మర్క్షే మిత్రమృక్షం దేవతరైవమస్య మృత్యుదం వృణ్వన్
మరణాభావే జననాభావం హేతుంహి హేతువిత్ బ్రూతే
ఏతత్ కులకూటస్థే భగవతి తస్మిన్ మునౌ భరద్వాజే
త్రిభిరాయుర్భిర్వేదా న్యధ్యయన శ్రద్ధాపరే విదితే॥
తారాసంఖ్యా త్రిగుణిత వర్షాణ్యేషోఽస్య జనకాచ
వేదాదాత్రేయ. భూమ్యోవిశేసురిత్యత్ర కించిత్రిమ్
కఫవాతపిత్త దోషైర్భహుషు వికారేషు సులభేషు
అదిస్మృతి దర్శనమాత్రం కిం నాస్మిన్ ఖ్యాతి మాహాత్మ్యమ్॥
పుత్రాదేః సుహృత్పాం గీతానామాది జపనిరతాన్
ఆప్య పరమాత్మలక్ష్మ స్వాన్తః పరమం పదంప్రాప్తః
దాత్యం కిం శరణం వ్రజత్వహహా! సావేకేన శాస్త్రిరతిః
ధర్మామ్నాయ విమర్శలబ్ధ విభవా సావ్యాభవాశేముషీ
భారద్వాజ కులామ్బుధేర్హిమకరే రంగయ్య శాస్త్రిణ్యహో
కాలే నాద్యకరేః కళేబరపుషా స్వర్లోక మాసాదితే॥
శాఖోపశాఖ మృద్ధైః పుత్రాద్యైరేవ శాఖాభిః
మృదు ధీర రుచిరవచనైర్భరితః పుష్పైః ఫలైశ్చాపి॥
ప్రీతి మధుర సర్వభూతేషు ద్విజ బృన్దాపాసినీకోయః
శ్రీ రంగశాస్త్ర్యభ్యుదితం ప్రాప్యతదేవ స్వకంనామ॥
దూమక భూమక భేదం వినైవ సర్వత్ర సమభావః
ఛాయాద్రుమోహి సోఽయం కాలకుఠారేణ భగ్నోఽధా॥
దైన్య వినాకృత జీవన మాయాస వినాకృతాచ మృతిః
భక్తిః పరమా భగవతిచేత్యాత్రోక్తిస్తు త భ్యాన్మిన్॥
గోదానాద్యైర్దానైర్వైతరిణీం తరితు మాపయుక్తైః
సతాప్రతేషు వితీర్ణైః భూరాన్యన్నద్రవిణ దానాద్యైః
భక్తి శ్రద్ధాపూర్వం పుత్రేభ్య॥ స్వార్థ్య దైహికం విధింప్రాప్య
క్షేతత్వమో చితాత్మా మహీయతామేవ. పితృపరజో
అప్రాప్త భాగ్యపుణం చరమేసమయే విలోకితుం సాక్షాత్
హరిహరశాస్త్రీ రచయతి పద్యానీ మాని తస్మృత్యై॥

రైతు లోకం

(2 పేజీ తరువాయి)

ఇందలి అభిప్రాయం. ప్రియమరి సొసైటీలు పెట్టాలి. తర్వాత కొన్ని ప్రియోజనాలకోసం యూనియనులు ఉంటాయి. మారు గ్రామాలకొక యూనియన్. తర్వాత ఒక జిల్లా కో ఆపరేటివ్ ఫెడరేషనుఉంటుంది. ఈ ప్లాను ప్రకారం, గ్రామంలోని రైతులలో మెజారిటీ స్వచ్ఛం దంగా ఒప్పుకొనే పక్షంలో, పంటలను బహుళార్థ సహకార సంఘంద్వారా నిర్బంధంగా అమ్మడం జరుగుతుంది. ప్రస్తుతం వుండే మంచి క్రెడిట్ సొసైటీలను గ్రామ బ్యాంకులుగా మార్చవలసిందని, గ్రామ సొసైటీలను బహుళార్థ ప్రాతిపదికమైననే నిర్మించవలసిందని ప్రభుత్వ ఆదేశాలు అమలులోవున్నాయి. సహకార వ్యవసాయ విధానంమీద కమిటీ మోహిటీయొక్క నివేదిక ప్రకారం, బొంబాయిరాష్ట్రంలో 271 బహుళార్థ సహకార సంఘాలువున్నాయి. బెంగాలులో, మానవునికి సర్వతోముఖంగా ఉపయోగపడేందుకై పరపతి అమ్మకములు రెండింటిని సమైక్యంచేసే ప్రధానోద్దేశంతో బహుళార్థ సహకార సంఘాలు పెట్టబడ్డాయి.

శిస్తు తగ్గుదల చట్టం

వెల 2 అణాలు, పోస్టేజి 9 పైసలు
"జమీన్ రైతు" మేనేజరుకు వ్రాయండి.


శాశ్వత ఉబ్బసనివారిణి
తక్షణం ఉపశమన్ని కలిగించి, ఉబ్బసమును శాశ్వతంగా నివారించు శాస్త్రీయమైన ఔషధం. పురోహిత్ "శ్వాసహారి" గత 28 సంవత్సరములుగ ప్రసిద్ధి పొందినది. 3, 6, 12 ఔన్సుల పురోహిత్ 'శ్వాసహారి' 3-8-0; 6/-; 10/- లకు అన్ని గొప్ప మందు షాపులలోనూ — తయారుచేయు యీ క్రిందివారివద్దనూ దొరకును.

పురోహిత శ్వాసహారి
డాక్టర్. పురోహిత్ ఫార్మసి, కొల్హాపూరు — (యం. యస్. యం. రైల్వే)

యోగ రత్నాకరము
ఆయురారోగ్యముల గోరువారందరు చదువదగినది ప్రతము — ద్వితీయసంపుటములు రు 13/- ఖర్చులు ప్రత్యేకము.
డాక్టర్ ఏటూరు శ్రీనివాసాచార్యులు
దండువారివీధి — నెల్లూరు.

పక్షవాతమునకు
PARALYSIS CURE (REGD)
మా మందు మోఘంగా పనిచేస్తుంది. ఆ వ్యాధి నుండి మిమ్ముల విముక్తులచేస్తుంది. దిగులుపడ వద్దంటేను. వారం మందు రు 7/- లు.
బొమ్మా కేశవులు,
(పక్షవాత స్పెషలిస్టు) సంతపేట — నెల్లూరు.

'నేతాజీ ఆమ్లా' హెరాయిల్
చల్లదనము విచ్చును — కండ్లు మంటలు పోగొట్టును
అధికశ్రమ — వేడివలనకల్గు తల — మాడు నొప్పులను పోగొట్టును
వనమూలికలతోకలిసి సువాసన చేర్చబడియున్నది.
అన్ని షాపులలో దొరకును
ఏజంటు: సీతారాం జనరల్ స్టోర్సు ఏజన్సీస్,
బెజవాడ - సికింద్రాబాద్ - బరంపురం

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd.)
పిల్లల లివర్ & స్ప్లీన్ వ్యాధులను నివారించును.
డాక్టర్ పిల్లా పాపయ్య పాత్రుడు అండ్ బ్రదర్,
11, దక్షిణమాడవీధి — మైలాపూరు — మదరాసు.
కంభకోణము బ్రాంచి: 7, సారంగపాణికోవిల — సన్నిధివీధి.
తిరువళ్ళికేణి బ్రాంచి: 15, పుగళేంది రెడ్డివీధి — తెప్పకుళం. P.O.
— అన్ని మందులషాపులలోను దొరుకును —

కామినియా నూనె (రిజిష్టర్డు)
శిరోజములకు - మెదడుకు అద్భుతమైన శాస్త్రోక్తమగు తలనూనె

వెంట్రుకలు రాలిపోవుటను నివారించును — తలను — మెదడును చల్లబరచి — వెంట్రుకల మొదళ్ళను గట్టిపరచును — శిరోజములకు అందమును — కాంతిని కలిగించి సుగంధ పరిమళము వలన మనసునకు సౌఖ్యమొసంగి తృప్తిపరచును.

ఓటో దిల్ బహార్ [రిజిస్టర్డు]

ఆకర్షణీయమును ప్రజాను రంజకము ఈవాసనద్రవ్యమును వాడుకొని మీరు మీ సహవాసులు ఆనందము నొందుడు.
సువాసన నొసగుటయందు అసమాన ప్రఖ్యాతిని చిరకాలమునుండి గడించియున్న యీవాసనద్రవ్యమును కొన్ని బొట్లు మీ చేతిరుమాలుపై చల్లితోనినచో చుట్టు ప్రక్కలకెల్ల ఘుమఘుమ మనోహరవాసన వెదజల్లును.
శుభ్రమైన, అత్యుత్తమమైన సబ్బులు.
AGENTS:- Anglo-Indian Drug & Chemical Co., BOMBAY

విజయవాడ, తదితర కేంద్రాలలో టిక్కెట్లు లభించక
★ ★ ★ ★ ప్రజలు తిరిగిపోతున్నారు ★ ★ ★ ★

★

త్వరలో నెల్లూరులో గూడా

అన్ని ముఖ్య కేంద్రములలో ఈ నెల 29 విడుదల.



సంసారం

దర్శకత్వం: ప్రసాద్.

సాధనా వారి చిత్రం.

29—12—50 నుండి

ఈ క్రింది కేంద్రాలలో విజయవంతంగా ప్రదర్శింపబడుచున్నది

విజయవాడ	—	జైహింద్	రాజమండ్రి	—	శ్రీరామా	తణుకు	— శ్రీ వెంకటేశ్వర
తెనాలి	—	స్వరాజ్				కర్నూల్	— శ్రీ సాయిబాబా
ఏలూరు	—	శ్రీగోపాలకృష్ణ	★ విజయనగరం	—	శ్రీ కృష్ణా	★ కడప	— రామక్
కాకినాడ	—	క్రౌన్	భీమవరం	—	శ్రీ మారుతీ	అనంతపూర్	— శ్రీ రఘుపతి

త్వరలో

చిత్తూరు, గుంటూరు, బళ్లారి, మైసూరు, బెంగుళూరు, నికింద రాబాదు. వరంగల్

Editor, Printer - & Publisher N. Sreeramamurthy, Zamin Ryot Power Press, 170 Thipparajuvari St. Nellore.